On the website we have a story by Joopaka Subhadra called "Friends in School, Not in the Village" which talks about how children in school deal with such issues.

## 2.5 DIFFERENT MASCULINITIES

*The story in this lesson, written by Mohammed Khadeer Babu, is a more light-hearted, yet thought-provoking account of prejudices that a young boy faces in his village school.*

**"How I upstaged the 'Clevers' of my class"**

Goda Lakshmi and that shorty Arcot Kalavani would preen no end as they led the daily prayer. And all for what? It was just a four line verse on Vinayaka! With voices really thin and high pitched, they would pout stylishly as if pure gold was tumbling out of their mouths by the kilo. They'd sing each line, prolong the tune at the end and then glance coyly at the rest of us who were to pick it up and sing it in chorus. With their smug smile, they seemed to say, "Look at us, we are the 'clevers' of the class!" This was their daily drama.

I burned with resentment and envy watching their antics. Each day I'd brood bitterly—wasn't I fully and equally capable of leading the prayer song? Hasn't God given me an equally good voice? But who would listen to me!

The school headmistress, Rama Devi, and the English teacher were both very displeased with me because I was so irregular. As for the Maths teacher, Malayadri sir, the only time he ever touched me or came near me was to do additions and subtractions with his cane on my bare back. The social studies teacher, Rukmini, was kind to me and I could always wangle a favour from her but sadly she didn't have the "authority" to decide who led the prayer at assembly.

So, all I could do was to hide my pain and send out a silent threat to those clevers, "Just you wait, you smartypants, I am going to lead the prayer one day! Come what may!"

That day, we sat in the classroom after the morning assembly as usual, when Rama Devi teacher walked in five minutes later, her chappals flip-flopping and announced, "No class today, I'm busy with the preparations for the anniversary day." She added, "All those who are interested in acting, stand up." Even before she finished the sentence, Kanduri Murali, Kandula Malakonda Rao, Goda Lakshmi, Parvati, and N. Manasa, all shot up from their seats. These were the clevers of the class; Rama Devi teacher was convinced that they were capable of doing everything under the sun!

My heart beat rapidly. I realized that this was my chance to display my true prowess, so I stood up slowly.

But Rama Devi smiled as soon as she saw me. "What will you do? With your atrocious 'maaki, meeki' Telugu! Never regular to school, but 'saar' is interested in drama now," she sneered. (Ever since the last Independence Day when I had asked her if I should "shatter" the thread I was using to tie something up, she always sniggered at my Telugu.)

I sat down crushed while the entire class laughed with their teeth on full display. Utter humiliation! It was just like last year when I was in the fourth class. The clevers would be allowed to bunk two classes in the morning and two in the afternoon session just so that they could rehearse for the plays and other events; dumbos like us would be chained to the class and asked to

repeat our lessons endlessly. However, most of the dumbos were better off than me; I was the lowliest among them. The clevers, of course, never talked to me but even half of the dull buggers in class hardly said a word to me. They treated me with utter contempt.

They always looked down upon me because my uniform was invariably crumpled and soiled (I felt that my father deserved the worst punishment for not getting me a new uniform despite the fact that I pestered him valiantly for three months. Well, it was true there was never enough money, but still he could have done something.) The class also looked down on me because I wore my school shorts torn at the back with a safety pin holding it together from the inside (my grandma made this temporary arrangement with the pin because there was no thread to sew it). I was the boy who didn't finish his homework, the one who wouldn't have his lunch box ready on time (that was because lunch wasn't cooked sometimes). So, they teased me and poked fun at me all the time—"The dimwit who skips school," "the dumbo who cannot study," they'd sing. I put up daily with their ragging but the teacher, Rama Devi's laugh today really infuriated me.

Am I to blame if I don't know Telugu? We don't speak the language at home. No one speaks it in our Kasab galli. In spite of this, I've been trying my best to speak Telugu and also learning to read and write in English and Telugu. And here was Rama Devi teacher, not showing the least bit of sympathy, laughing at me. My blood boiled.

That night I slept next to Grandma and poured my heart out to her, sobbing



all the while. Grandma got really angry. "Does this teacher know our language? How dare she scold you for being poor at Telugu." She hugged me tight and cursed Rama Devi teacher roundly.

But I couldn't sleep the whole night. My head was abuzz. I was thinking hard, "How to avenge my humiliation?" And then suddenly I remembered Gabbar Singh![1]

I didn't really know much about this fellow Gabbar and I couldn't understand a word he said. And yet, I knew everything he said by heart. Whenever, my father could spare the cassette player from work, he brought it home and listened to Gabbar Singh's dialogues again and again. What if I recited those dialogues for the anniversary day? The idea seemed fantastic to me!

The next day when all the clevers went for rehearsals, I slipped out of class and slowly approached the thatched hall where they were being held. Rama Devi teacher was all set to shoo me away with her cane, when Moustache Subbaraju sir who had arrived just then spotted me. He called out, "Hello there! You are Karim's son, aren't you? Why aren't you in class?"

"I do have class sir, but I want to act," I replied timidly.

[1] Gabbar Singh is the famous villain of the super hit Hindi film Sholay (1975). Played by actor Amjad Khan, Gabbar Singh is a dangerous dacoit whose laugh, mannerisms and dialogues from the film became immensely popular all over the country.

"Oh, I see! And what do you want to act?" he laughed warmly, his moustache quivering.

"It's Gabbar Singh, sir! Shall I show you?" And worried he might say no, I launched off in a most fearsome voice, "Kitne aadmi the?" And starting from there I went through the entire monologue—I recited the "Goli khaa" bit and sailed through the loud guffawing, "Ha Ha Ha . . ." until tears sprung to my eyes just as they had come to Gabbar's eyes. And carried on until I finally came to a halt with "Kab hai holi . . . holi kab hai." This breathless delivery left everyone including Rama Devi teacher staring at me wide-eyed and open-mouthed.

As for Subbaraju sir, he was thrilled to bits.

"Bravo, Son of Karim! You should definitely do this act for the anniversary." Rama Devi teacher stared speechlessly at him and me by turn.

And thus it was that all the skits and plays and dance performances that the clevers put up paled in comparison with my Gabbar Singh act. I raised a storm on the stage and walked away with all the accolades. And do I really need to add that from then onwards, whenever Goda Lakshmi from the sixth class was absent, or when Kalavani came late, it was I who was called upon to lead the prayer at assembly.

***Points to discuss:***

1. Can you remember feeling angry about teacher's favourites or those who the school assumed were the "clevers" in all contexts and all the time? Or were you one of the "clevers" yourself?

2. The story is also about competition/ evaluation in our educational system. It is also a subtle discussion of merit. What does it have to say about these much debated concepts?.

3. In what way, according to the story, are merit and privilege connected?

4. Education and privilege are important to gain fluency in any language, whether it is English or Telugu. Those who speak fluently are usually considered intelligent. Is it true? Are all those who don't have fluency stupid?

Singaraju Ramadevi's analysis of masculinity in the box below provokes further thought.

**Profile of the Telugu Film Hero: A dangerous model of masculinity**

"I know you are wondering whether I'm a good guy or a bad guy! One thing is for sure, I'm definitely not a good guy," says the hero of a recent box-office hit in Telugu.

Most of the recent successful films in Telugu revolve around the themes of love, enmity, revenge, violence. In fact, the story as such has disappeared from most films and the importance given to the male protagonist has grown to such an extent that it subsumes the story and every other character in the story. The other characters in the narrative either exist to sing his praises, or to provide a few laughs through their antics. The role of the antagonist is to ignite the flames of vengeance in the hero's heart and the heroine exists as lover or wife to proclaim and reaffirm his sexuality and masculinity.

• If the hero of the Telugu cinema of yesteryears was criticized for being a paragon of virtue with hardly any flaws, today's heroes have successfully laid to rest such criticisms. However, we would be mistaken if we were to conclude that they are now more realistic or down-to-earth. Far from it, they are now *Pokiri* (Vulgar Vagabond), Julaayi (Good-for-Nothing) and *Idiot*.

• He gets drunk, abuses and beats up people and generally creates a nuisance in public. *(Venky)*

• His life's mission is not to become a lawyer or a collector like it used to be earlier. Today he dreams of becoming a mafia don and works towards realizing that dream. *(Don Seenu, Business Man)*

• He has no respect for the law, even when he himself is a policeman. Very often, he takes the law into his own hands and goes around beating up and even killing people. *(Temper, Gabbar Singh)*

• If the girl he desires is the sister of a rowdy leader, he joins the rowdy gang, participates in all their illegal and anti-social activities and succeeds in winning the girl's heart. *(Dhee, Loukyam)*

• As for such unhealthy habits as smoking and excessive drinking, our current heroes are great proponents of these habits. *(Don Seenu, Gunde Jaari Gallanthaiyinde, Resu Gurram and many more...)*

And of course, every hero is a muscular strong man (with six packs) who wields all kinds of weapons from the axe to a gun, drives every mode of transport from a horse to an aeroplane and can thrash twenty men to pulp single-handedly, boasting of his super-human masculine prowess all the while. (Examples abound in all the above mentioned films and more.)

# సాంఘికీకరణ

## స్త్రీలనీ, పురుషులనీ తయారు చెయ్యడం

### 2.1 పరిచయం

మనం రోజా కాలేజీకో, లేక పనికో బయటికి వెళ్ళే ముందు, ఒకసారి అద్దంలోకి చూసుకుంటాం. అద్దంలో మనకి కనిపించేది మన ప్రతిబింబమే. అయితే 'ఈ ప్రతిబింబం చూసేది ఎవరు?' అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వటం అంత తేలికైన విషయం కాదు అని అర్థం అవుతుంది. దానిలో కనిపించే ప్రతిబింబం అద్దం ముందు నుంచుని చూసే వ్యక్తిదే అని మనకి తెలుసు. ఆమె కళ్ళకి కనిపించేది తన ప్రతిరూపమే. కానీ ఇంకొంచెం లోతుగా ఆలోచిస్తే - ఆమె (లేక అతడు) తనని తాను వేరే వాళ్ళ కళ్ళతో అంటే తనని వేరే వాళ్ళు ఏ విధంగా చూస్తారు, వాళ్ళు తన గురించి ఏమనుకుంటారు అని ఆలోచిస్తూ చూసుకుంటారు. ఉదాహరణకి, ఒక కాలేజి అమ్మాయిని తీసుకుందాం - తాను ఎవరి మెప్పుపొందాలని కోరుకుంటోందో, వారికి నచ్చే విధంగా తన జుట్టు దువ్వుకుని, బట్టలు వేసుకుని, తయారు అవుతుంది. (మెప్పు కోసమే కాక, అప్పుడప్పుడు కొందరిని ఆశ్చర్యపరచాలనో, అవాక్కు అయ్యేలా చేయాలనో కూడా అలంకరణ చేసుకోవచ్చు!) రోజా అద్దంలోని ప్రతిరూపాన్ని తన టీచర్స్‌కి నచ్చేలాగానో, తనని ఇంటర్వ్యూ చేసే వారికి నచ్చే విధంగానో, ఇంకా తనకి నచ్చిన అబ్బాయి లేక అమ్మాయికో నచ్చేలాగా, లేకపోతే తన స్నేహితులకి నచ్చే విధంగా మలిచే ప్రయత్నం చేస్తుంది. అంటే అద్దం ముందు నుండి కదిలినప్పుడు సమాజానికి నచ్చి, ఆమోద యోగ్యమైన మొహం, రూపం, వేషధారణలతో బయటికి అడుగు వేస్తుంది. అంటే, ఎవరి మొహం వారిదే గాని, అది సమాజం కోసం తయారు చేసుకున్న, సమాజం చేత మలచబడిన మొహం.

ఇంత వరకు మనం చర్చించిన విషయం, మనని సమాజం సంఘ జీవులుగా, మనుషులుగా తీర్చి దిద్దే ప్రక్రియకి ఒక ఉదాహరణ. సామాజిక శాస్త్రవేత్తలు ఈ ప్రక్రియని సోషలైజేషన్ అంటే సాంఘికీకరణ అని అంటారు.

చిన్నతనం నుంచి అమ్మాయిలకి, అబ్బాయిలకి కూడా సామాజిక కట్టుబాట్లకి అనుగుణంగా నడుచుకునేలా శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ శిక్షణ చాలా చిన్నప్పటి నించే కుటుంబంలో మొదలౌతుంది. ఈ శిక్షణ బడిలో కూడా టీచర్లు, పాఠ్య పుస్తకాలు, ఆటల ద్వారా, ఇంకా ఎన్నో విధాలుగా లభిస్తుంది. ముఖ్యంగా అబ్బాయిలు తమ తోటి మగపిల్లల దగ్గరనుంచి, అబ్బాయి ఎలా ఉండాలి, మగవాడు ఎలా ఉండాలి అనే విషయం గురించి ఎంతో నేర్చుకుంటారు. కథలు, పాటలు, సినిమాలు అన్నీ కూడా ఈ విషయాలు వారికి నేర్పిస్తాయి. (ఈ మధ్య వ్యాపార సంస్థలు కూడా తమ సంస్థ సంస్కృతిని తమ ఉద్యోగులకి నేర్పించే క్రమంలో శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఇదీ ఒక రకమైన సాంఘికీకరణే!).

పెరిగి పెద్దవారయ్యే క్రమంలో పిల్లలు సాంఘికీకరణ ద్వారా స్త్రీ - పురుష భేదం గురించి శిక్షణ పొంది, దానిని అలవర్చుకుని, దానికి అనుగుణంగానే నడవాలి. ఈ శిక్షణ కొన్నిసార్లు సున్నితంగా ఉంటుంది. కానీ అప్పుడప్పుడు చాలా కఠినంగా కూడా ఉంటుంది. దీని ద్వారా అబ్బాయిలు, అమ్మాయిలు, సరైన నడవడిక, ఆట-పాటలు, వేషధారణ అన్నీ నేర్చుకుంటారు. అమ్మాయిలు సిగ్గు, సున్నితత్వం, భయం నేర్చుకుంటారు. వారికి అన్యాయం, అవమానం, చివరికి అత్యాచారం ఎదురైనా ప్రతిఘటించకుండా, మౌనంగా భరించడం నేర్చుకుంటారు. (ఇదంతా పెళ్ళికి, ఆదర్శ గృహిణిగా మారడానికి అవసరమని చాలా మంది నమ్మకం).

> మీరు సిమోన్ దిబువా అనే ప్రఖ్యాత ఫ్రెంచ్ తత్వవేత్త గురించి విన్నారా? ఆమె చేసిన ఒక వ్యాఖ్య బాగా ప్రచారం పొందింది. **"స్త్రీ జన్మించటమే స్త్రీగా జన్మించదు; క్రమేణా స్త్రీగా మారుతుంది."** అంటే స్త్రీత్వం లేదా ఆడతనం అనేది సహజంగా, ప్రకృతి సిద్ధంగా వచ్చేది కాదు. మనం చిన్నతనం నుండి ఆడవారిగా, మగవారిగా ఎలా మెలగాలి అనేది నేర్చుకుంటాం. తద్వారా సమాజంలో స్త్రీ, పురుష పాత్రలని పోషిస్తాం.

ముఖ్యంగా మనం గుర్తించాల్సిన విషయం - ఆడతనం, మగతనం పిల్లలకి పుట్టుకతో ప్రకృతి సిద్ధంగా రావు. పెంపకమే వారిని సమాజ గుర్తింపు, ఆమోదం పొందే ఆడవారిగా, మగవారిగా తీర్చిదిద్దుతుంది. కెరిబియన్ రచయిత్రి జమైకా కిన్‌కెయిడ్ రాసిన 'గర్ల్' ('ఆడపిల్ల') అనే కథ పిల్లల పెంపకం, క్రమశిక్షణలో దాగి ఉన్న అవివేకమైన, హాస్యాస్పదమైన అంశాలని ఎత్తిచూపుతూనే, దానిలో అంతర్లీనంగా, నిరవధికంగా సాగే హింసని కూడా వెలుగులోకి తీసుకువస్తుంది. ఈ అధ్యాయంలో మనం ఆడపిల్లలు, మగపిల్లలుగా పెరగడం గురించి అయిదు కథనాలని చదువుతాం.

అయితే ఈ సాంఘికీకరణ గురించి మనం గుర్తించాల్సిన ఇంకొక ముఖ్యమైన, ఆసక్తికరమైన విషయం కూడా ఉంది. భిన్న వర్గాలకి, భిన్న కులాలకి చెందిన స్త్రీలకి భిన్నమైన శిక్షణని, కొలమానాలని, సమాజం నిర్ణయిస్తుంది. గోగు శ్యామల కథ 'రడం' నుంచి ఒక భాగాన్ని మేము ఇక్కడ పొందుపరిచాం. మాదిగ కులంలో పుట్టిన

ఒక అమ్మాయి జోగిని వ్యవస్థ వల్ల ఎదుర్కొనే కష్టాలని, హింసని ఈ కథ ఎంతో శక్తివంతంగా పాఠకులకి పరిచయం చేస్తుంది. ఊళ్ళోని అగ్రకుల పెద్దలు, ఒక అమ్మాయిని 'జోగిని'గా చేయాలని నిర్ణయిస్తే, వారిని ఎదిరించి ఆ అమ్మాయిని పట్నం పంపించి, చదివించడానికి ఆమె తల్లిదండ్రులకు ఎంత సాహసం, గుండె ధైర్యం, పట్టుదల కావాలో ఈ కథ ద్వారా మనకి అర్థం అవుతుంది.

అబ్బాయిల విషయానికి వస్తే వారు ఎప్పుడు బలంగా, ధైర్యంగా తమ మనోభావాలని, అంటే దుఃఖాన్ని, బాధని మింగేస్తూ, బయటకు వ్యక్తపరచకుండా నిబ్బరంగా ఉండటమే మగ లక్షణం అనేది బాగా పేరుకుపోయిన భావన. వారిపై ఎప్పుడూ తమ మగతనం రుజువు చేసుకుంటూ ఉండాలనే విపరీతమైన ఒత్తిడి ఉంటుంది. అది చదువు, ఉద్యోగ రంగంలో కావచ్చు; ప్రేమ, లైంగిక సంబంధాలలో కావచ్చు; అన్నింటిలోను తనే ముందుండి అందరి మీద పెత్తనం చెలాయించాలి అనే ఆదుర్దా లేక ఆకాంక్షని; హింసా దౌర్జన్యాలతో నైనా సరే అధికారం చేజిక్కించుకోవటమే మగతనానికి నిదర్శనమనే నమ్మకాన్ని ప్రస్తుత సమాజం బలంగా నూరిపోస్తోంది. మగతనం గురించి ఇన్ని అపోహాలు, ఒత్తిళ్ళ మధ్య పెరుగుతున్న అబ్బాయిలు సహజంగానే, స్త్రీలని తమతో సమానమైన వ్యక్తులుగా చూడడం, వారితో స్నేహశీలమైన, ప్రేమపూర్వకమైన సంబంధాలు ఏర్పరుచుకోవటం చేయలేక పోతున్నారు.

ప్రముఖ విద్యావేత్త కృష్ణకుమార్ రచించిన "మగపిల్లవాడిగా పెరగడం" అనే వ్యాసం, ఒక చిన్న పట్నంలో పెరిగే పిల్లవాడి అనుభవాల ద్వారా పై విషయాలను మనకి వివరిస్తుంది. "అప్పుడు నా వయస్సు తొమ్మిది' అనే పాఠ్యాంశంలో డా॥అంబేద్కర్ బాల్యంలో తనకి ఎదురైన అనుభవాలు, అవమానాల గురించి వర్ణిస్తూ, అవి సమాజంలో తన స్థానం, కులం, అంటరానితనం గురించి ఎలా తెలియ చెప్పాయనే విషయాన్ని హృదయానికి హత్తుకునేలా వర్ణించారు. చివరిగా, ఖదీర్‌బాబు కథ 'మా ఇస్కూలు యానివసరీకి దుమ్ము లేపేసినా....' క్లాసులో ఎవరూ పట్టించుకోని ఒక పేద విద్యార్థి పట్టుదలతో ఎలా గుర్తింపు పొందాడో తెలిపే ముచ్చటైన కథ. అతని ఉపాధ్యాయులు, తరగతిలో 'క్లవర్' విద్యార్థులు అతన్ని చూసి గేలిచేయటమే కాక అస్సలు లెక్కచేయరు. ఈ కథ దీన్ని ఎదిరించటానికి అతను చేసిన ముచ్చటైన పోరాటాన్ని వర్ణిస్తుంది. సమాజ కట్టుబాట్లని గండికొట్టిన బళ్ళో స్నేహం గురించి జూపాక సుభద్ర రాసిన పదునైన కథను మా వెబ్‌సైట్‌లో చదవచ్చు. దానితోపాటే ఖదీర్‌బాబు రాసిన 'ముక్కాలు ఆఫ్ రేట్ బజ్జీ బజ్జీ'ని కూడా చదవచ్చు (దీని గురించి మేము చెప్పడం కన్నా మీరే చదివి ఆనందించండి).

**ఇంతకీ జెండర్ సాంఘికీకరణ గురించి ఇంత ఎందుకు మాట్లాడుకుంటున్నామంటే, ఆడపిల్లలు, మగపిల్లలు అనే ఖచ్చితమైన విభజన చేసి, ప్రతి అడుగుని, ప్రతి చర్యని, ఆడ, మగగా విడగొట్టి,** విలువ కట్టినప్పుడు అది సమాజంలో చాలా దుష్ఫలితాలకి దారి తీస్తుంది. సామాజిక శాస్త్రవేత్తలు, కార్యకర్తలు, ఇద్దరూ ఈ అంశం గురించి కొన్ని ముఖ్యమైన, మౌలికమైన ప్రశ్నలను లేవనెత్తారు. సమాజంలో ప్రబలుతున్న హింసకి, మగ పిల్లలపై మగతనం నిరూపించుకోవాలి అనే ఒత్తిడికి సంబంధం ఉన్నదా? అమ్మాయిలంటే నిత్యం భయపడుతూ, తమ శీలాన్ని ఎలా కాపాడుకోవాలని ఆందోళన చెందుతూ, చెడ్డ పేరు రాకుండా జాగ్రత్త పడుతూనే ఉండాలా? అబ్బాయిల కుండే సమస్యలు, భయాలు గుర్తించకుండా అవి సర్వసాధారణమైనవేనని తోసిపుచ్చాలా? ప్రస్తుతం మన సమాజంలో ఆడవాళ్ళు, మగవాళ్ళ గురించి, ఆడతనం, మగతనం గురించి ఉన్న నమ్మకాలని, భావనలని, అపోహాలని మార్చుకోలేమా? స్త్రీ, పురుషులు సమానమైన వ్యక్తులుగా పరస్పర ఆప్యాయత, ప్రేమలతో కూడిన అర్థవంతమైన సంబంధాలు ఏర్పరుచుకోలేరా?

చివరిగా, అమ్మాయిలందరికి మెత్తగా సున్నితంగా ఉండాలని ఉండదు. అమ్మాయిలు కూడా ధైర్యంగా ఉండాలని కోరుకుంటారు, వారికి కూడా ఆటలు ఆడాలని, సాహసాలు చేయాలని, పర్వత శిఖరాలు అధిరోహించాలని కోరికలు ఉంటాయి. అదే విధంగా అబ్బాయిలకి తమ భావోద్వేగాలు వ్యక్తపరచాలని ఉంటుంది. వారికీ భయం, పిరికితనం ఉంటాయి. అమ్మాయిలకే కాదు, అబ్బాయిలకి కూడా తోటి మనుషుల పట్ల దయ, కరుణ ఉంటాయి. వారికి కూడా సున్నితమైన పనులు చేయాలనే కోరిక ఉంటుంది. ఉదాహరణకి కవిత్వం రాయడం, చిత్రలేఖనం. ఒక ముక్కలో చెప్పాలంటే అబ్బాయిలు, అమ్మాయిలు తేడా లేకుండా అందరూ ఇతరుల పట్ల ప్రేమతో, సానుభూతితో వ్యవహరిస్తే మన సమాజం ఎంతో బాగుపడుతుంది.

## పురుషత్వం, హేర్ స్టైల్స్

"మగ వారికి హేర్ కట్టింగ్ స్టైల్స్" శీర్షికతో ఉన్న ఈ బొమ్మని పరీక్షగా చూడండి. ఇటువంటి బొమ్మలు మనకి సాధారణంగా హేర్ కటింగ్ సెలూన్లలో కనిపిస్తాయి. ప్రతి కటింగ్ ఒక విభిన్నమైన రకం. ప్రతిదీ కత్తిరించాలంటే చాలా ఓర్పూ, నేర్పూ అవసరం. ప్రతి అబ్బాయి చాలా ఆలోచించి హేర్ స్టైల్ నిర్ణయించుకుంటాడు. కానీ అన్ని కలిపి చూస్తే మనకి ఒకదానికి, మరో దానికి పెద్దగా తేడా కనిపించదు. అన్ని ఇంచుమించు ఒక లాగానే ఉంటాయి. అందరి అబ్బాయిలకి ఒకటే ఆరాటం - తాము అందంగా, (నిస్సందేహంగా) మగవారిగానే కనిపించాలని! ఈ హేర్ స్టైల్స్ అన్నీ 2000 సం॥ ముందు నాటివి. మగవాళ్ళ హేర్ స్టైల్, పురుషత్వ వ్యక్తీకరణలు కాలాన్ని బట్టి మారుతుంటాయి.

> **తరగతిలో చర్చించాల్సిన అంశాలు**
>
> మరి ఇప్పటి హేర్ స్టైల్స్ ఏమైనా భిన్నంగా ఉన్నాయా? భిన్నమైన పురుషత్వాన్ని వ్యక్తీకరిస్తున్నాయా?


Classic Gents Cutting Styles

## 2.2 స్త్రీత్వం కోసం శిక్షణ

ప్రసిద్ధ కెరిబియన్ రచయిత్రి జమైకా కిన్‌కెయిడ్ *1978*లో రాసిన కథ 'గర్ల్' న్యూయార్క్ మేగజైన్‌లో మొదటిసారి ప్రచురితమయింది. దీన్ని చదివితే అది ఒక తల్లి తన కూతురికి ఇచ్చే సలహాల, సూచనల ప్రవాహంలా ఉంటుంది. కథలో అమ్మాయికి *12-13* ఏళ్ళు ఉంటాయి. ఈ కథలో ఆసక్తికరంగా ఎక్కడా కూడా ఫుల్‌స్టాప్స్ కనిపించవు, అర్థోక్తులు తప్ప. ఈ కథలో తల్లి కూతురికి ఇంటి పనిలో శిక్షణ ఇస్తుంది. బట్టలు ఉతకటం దగ్గర నించి, ఇల్లు శుభ్రం చేయటం దాకా, వంట పని చేయడం నించి బట్టలు కుట్టడం, మొక్కలు నాటడం దాకా. ఇవే కాకుండా తల్లి అమ్మాయికి ఎలా నడవాలి, ఎలా తినాలి, ఎలా కూర్చోవాలి, ఎవరితో ఎలా మాట్లాడాలి, ఎవరితో అస్సలు మాట్లాడకూడదు - అన్నీ వివరంగా చెపుతుంది. ఈ తరహా సూచనలు, ఆదేశాలు మీరు కూడా మీ ఇంట్లో వినే ఉండవచ్చు. పని పాటలే కాదు వాటితో పాటు కూతురికి మంచి నడవడిక నేర్పాలి అని తల్లి పడే ఆదుర్దా ఈ కథలో అతి ఆసక్తికరమైన అంశం. కూతురు మంచి పిల్లగా ఎదగాలి అని ఆమె ఆశయం - మంచి పిల్ల అంటే సమాజంలో మంచి, మర్యాద గల పిల్ల అనే గుర్తింపు పొందటం! సమాజం నిర్వచించిన, ఆమోదించిన మంచితనమే, మంచితనం. కథలో అమ్మాయి రెండే రెండు సార్లు జవాబు చెప్పటానికి ప్రయత్నిస్తుంది, కానీ విఫలమౌతుంది. కొంత మేరకు సంక్షిప్తం చేసిన కథను కింద మీరు చదవచ్చు.

### ఆడపిల్ల

సోమవారం తెల్ల బట్టలు ఉతికి బండ మీద ఆరేయ్; మంగళవారం రంగు బట్టలు ఉతికి దండెం మీద ఆరేయ్; అట్లా ఎండలో తిరగకు, బజ్జీలు, పూరీలు వేయించేటప్పుడు నూనె బాగా మసలాలి; అన్నట్టు లోపలి బట్టల్ని నువ్వు స్నానం చేసే ముందు ఉతుక్కో; జాకెట్టు కుట్టుకోవాలంటే గంజి లేకుండా ఉన్న జాకెట్టు గుడ్డ తెచ్చుకో; గంజి ఉంటే, ఉతికిన తర్వాత అది వేలాడి పోతుంది; చేపకూర నీసువాసన లేకుండా వండాలంటే చేపల్ని రాత్రంతా ఉప్పేసి ఊరబెట్టాలి; ఔనూ...గుడిలో సినిమా పాటలు పాడుతున్నావుట? అన్నం తినేటప్పుడు చూసే వాళ్ళకి వాంతి వచ్చేలాగా కాకుండా సరిగ్గా తిను; బజారుదానిలా ఆ తిప్పుకోవటం ఏంటీ? ఆ షోకులు ఆపి, సరిగ్గా మర్యాదగా నడవడం నేర్చుకో; గుళ్ళో వెకిలి పాటలు పాడకు; జులాయిగా తిరిగే అబ్బాయిలతో మాట్లాడకు; వాళ్ళ వంక అసలు చూడద్దు! రోడ్డు మీద నడుస్తూ పళ్ళు తినకు. ఈగలు ముసురుతాయి; కాని నేను గుడికెళ్ళినప్పుడు వెకిలి పాటలు పాడను; ప్రేమ పాటలు కూడా పాడను; గుండీ ఊడిపోతే ఇలా కుట్టాలి; కుట్టిన గుండీకి కాజా ఇలా కుట్టాలి; నీ లంగా అంచులు ఊడిపోతే ఇలా కుట్టుకోవాలి; నువ్వు మహా సిగ్గులేని దానివని నాకు బాగా తెలుసు; కాని అణుకువగా ఉంటేనే ఆడపిల్లకి అందం; మీ నాన్న ఖాకీ చొక్కా ఇలా మడతలు రాకుండా ఇస్త్రీ చేయాలి; ఆయన ఖాకీ ప్యాంటు ఇలా మడతలు లేకుండా చేయాలి; బెండకాయ విత్తనాలు నాటేటప్పుడు ఇంటికి దూరంగా నాటు; వాటికి బాగా ఎర్ర చీమలు పడతాయి; కంద మొక్కకి బాగా నీరు పెట్టాలి, లేకపోతే దురద పోదు; వండేటప్పుడు దాంతోబాటు జామాకు వేసి వండితే తినేటప్పుడు దురదరాదు; గదులు ఊడ్చేటప్పుడు ఒక మూలనుంచీ మొదలుపెట్టాలి; ఏ గదిలో దుమ్ము అక్కడే ఈ చాటలోకి ఎత్తి తీసి పారెయ్యాలి; వాకిలి ఊడ్చే చీపురు ఇంట్లో వాడకూడదు; నీకు పెద్దగా నచ్చని వాళ్ళని చూసి ఇలా నవ్వాలి; తెలిసిన వాళ్ళని చూసి ఇలా నవ్వు; నీకు బాగా ఇష్టమైన వాళ్ళయితే ఇలా నవ్వచ్చు; టిఫిన్లు ఇలా వడ్డించాలి; భోజనాలు ఇలా వడ్డించాలి; ఎవరైనా పెద్దవాళ్ళు, చుట్టాలు ఇంటికొస్తే బీరువాలో ఉన్న ఈ పళ్ళాలూ, గిన్నెలూ వాడాలి; వాటిని బల్ల మీద ఇట్లా అమర్చిపెట్టు; పరాయి మగాళ్ళు వస్తే ఇలా నడుచుకోవాలి; అలా బరి తెగించిన దానిలా ప్రవర్తిస్తే నిన్ను తిరుగుబోతు అనుకుంటారు; రోజూ శుభ్రంగా స్నానం చేయి; ఆ గొంతుక్కూచుని గోళీల ఆటలేంటి? నువ్వు అబ్బాయివి కాదు; వేరే వాళ్ళ ఇళ్ళల్లోంచి పూలు కోసుకురాకు; పాయసం ఇలా వండాలి; మిరియాల కషాయం ఇలా; జలుబుకి ఇంట్లోనే మందు తయారు చేయచ్చు; మగాడ్ని ఎలా సాధించాలో, మొగుడ్ని ఎలా అదుపులో పెట్టాలో నేర్చుకోవాలి; ప్రేమించడం కూడా నేర్చుకోవాలి; ఇద్దరి మధ్య మనస్పర్ధలొస్తే సర్దుకుపోవాలి; ఇంటిని చక్కపెట్టుకోవాలి; బ్రెడ్డు కొనేముందు తాజాగా ఉందో లేదో నొక్కి చూడు; మరి నన్ను బేకరివాడు బ్రెడ్డు ముట్టుకోనిస్తాడా; అంటే, ఏంటి నీ ఉద్దేశ్యం? నేను ఇంత చెప్పినా, నువ్వు బేకరివాడు కూడా మర్యాద ఇవ్వని దానిలా తయారౌతావా?

> **తరగతిలో చర్చించాల్సిన అంశాలు:**
>
> 1. అబ్బాయిలకి పెరిగే వయసులో ఇంటి పని నేర్పుతారా? మీ ఇంట్లో ఎలా ఉంటుంది? మీ అనుభవాలు పంచుకోండి.
> 2. అబ్బాయిలు, అమ్మాయిలు ఇద్దరు ఇంటిపని - అంటే వంట వార్పు, తోమటం, ఉతకటం, ఇల్లు శుభ్రపరచటం ఇవన్నీ తప్పనిసరిగా నేర్చుకోవాలా?
> 3. 'ఆడపిల్ల' కథలో లాగా తల్లులే ఈ శిక్షణ ఇస్తారా? లేక ఇటువంటి సలహాలు, మందలింపులు, కుటుంబంలోని ఇతరులు అంటే తండ్రులు, అమ్మమ్మలు, తాతలు, అత్తమామలు, మిగతా చుట్టాలు, పక్కింటివారు కూడా ఇస్తారా?

ఇప్పుడు మనం తెలంగాణ రచయిత్రి గోగు శ్యామల రాసిన 'రడం' అనే కథలోని భాగాన్ని చదువుదాం. ఈ కథ ఒక చిన్న పిల్ల చుట్టూ తిరుగుతుంది. ఇక్కడ మేము పొందుపరిచిన భాగంలో ఆమె ఒక రోజు తెల్లవారు జామున లేచి బడిలో చేరడానికి పట్నంకి బయలుదేరుతుంది. అయితే ఈ కథలో బడికి వెళ్ళడం అనేది మామూలు విషయం కాదు. ఆమె తన తండ్రితో గుట్టు చప్పుడు కాకుండా ఊరిలో ఎవరికీ తెలియకుండా తప్పించుకు వెళ్ళవలసిన పరిస్థితి. కుటుంబం అంతా భయాందోళనలతో సతమతమౌతున్న పరిస్థితి. దీనికి కారణం ఆ ఊరికి సర్పంచ్ అయిన పెద్ద భూస్వామి, ఆ మాదిగ పిల్లని ఊరి గుడిలో 'జోగిని' గా చేయాలని ఆదేశిస్తాడు. జోగినిగా అయిన పిల్ల ఊరిలోని సర్పంచ్, మిగతా భూస్వాముల లైంగిక వాంఛలు తీర్చే బానిసగా కూడా మారాలి. తెలంగాణ ప్రాంతంలో మాదిగ కులంలో పుట్టిన అమ్మాయిలకి ఈ జోగిని వ్యవస్థ ఒక పెద్ద ముప్పు. అగ్రకులాల చేతిలో వారిని అణచివేయటానికి ఈ వ్యవస్థ ఒక పెద్ద ఆయుధం.

ఈ కథలో మాదిగ కులం ఆడపిల్లలని చదువుకి దూరంగా ఉంచేది  పేదరికం ఒక్కటే కాదని మనకి అర్థం అవుతుంది. వాళ్ళు తమని అణిచివేసే క్రూరమైన సామాజిక దురాచారాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. వాళ్ళ కుటుంబం వాళ్ళని చదివించడానికి అనేక ప్రమాదాలను (భూస్వాముల ఆజ్ఞలను ధిక్కరించాలి; హింసను ఎదుర్కోవాలి; భూముల్ని, గ్రామాన్ని కూడా వదిలి వెళ్ళిపోవాలి) ఎదుర్కోవాలి. అంటే ఆడపిల్లగా పెరిగే అనుభవం అందరు అమ్మాయిలకి ఒకే రకంగా ఉండదు. వెబ్‌సైట్‌లో కథ మొత్తం అందుబాటులో ఉంచాము తప్పకుండా చదవండి.

## రడం

ఇంకా కోడికూయలేదు. మైయమ్మ నన్ను లేపవట్టింది. జెల్దిన్నే లేసిన. బయటికి తీసుకుపోయి బొగ్గును కడిగి నా చేతికిచ్చింది. "సటసటా పండ్లు తోమి ముఖం కడ్కో. జడలేస్త" అన్నది. ఎందుకో నాకు ఏం సమజి కాలే. "ఎందుకే నన్ను ఇప్పుడు లేపినవు" అడిగిన "లాసిగా మాట్లాడకు" అన్నది. మైయమ్మ అట్ల చెప్పెటాల్లకు నాకు జెర బుగులై నిద్ర మబ్బు నుండి పూరా తేరుకున్న. సటసట ముఖం కడిగి ఇంట్లకొచ్చి చూస్తె మాయప్ప ఎప్పుడో లేసిండు. కొటింట్ల పెట్టెల ఏవో కాయతాలు, బట్టలు సగవెడ్తున్నడు. నేను ఏం మాట్లాడకుండ పొయికాడున్న మాయమ్మ దగ్గరకు పోయిన. "ఒస్తివా మాయమ్మ" అని పొయికింద కొరకాసులు లోపలికి ఎగనూకుకుంటనే జెడలిప్పమన్నది. ఎందుకో ఈ హడావిడి అన్నట్లు మల్ల మైయమ్మ ముఖం జూసిన. నన్ను సంజాయిస్తున్నట్లు నెత్తి ఊపింది. అయితాయె అన్నట్లు నేను నెత్తి ఊపిన. రొట్టె సద్ది కట్టుడు అయిపోయినంక నాకు జెడలేయవట్టింది. "బారెడు బారెడు ఎంటికలు దినాం ఎట్ల దువ్వుకుంటదో ఏమో పిల్లకెంత తిప్పలైతదో" అని గుణిగింది.

"వేరే పిల్లలతో కొట్లాడకు, అందరితో దోస్తాన్ జెయ్యి. ఒకరికొకరు జెడలు వేసుకోండి" అని జెప్పింది. అప్పుడు తెలిసింది నేను హాస్టలుకు చదవనీకే తాండూరు పోతున్నానని.

"నేను పోసికింక రెండు నెల్ల దినముండె గదనే ఇప్పుడే ఎట్లపోవాలె" అని అడిగిన. అప్పుడే మా సంగవ్వ లేపినట్లే నిద్రలేసి మాట్లాడ వట్టింది. "అల్లకు గత్తర్రాను, అల్ల మొలతాల్లు తెగి మోతుకుసెట్టు మీద వడ, అల్ల కండ్లమన్నువొయ్య. మామీద కన్నువెట్టింద్రు, ఎవడో ఎనుకటికి వెట్టింద్రంట, అదిప్పుడు నేం జెయ్యాల్నంట, నా మన్మరాలు జోగిని కావాల్నంట, అది దేవుడే వెట్టిండంట, ఆ దేవునింట్ల ఎత్తి ఏడు దోసిల్ల మన్నుబొయ్య, ఆ దేవునికి సొలులేదా, నేం ఏం పాపం  జేసినం, నాపిల్ల జిందగిని పాడు జెయ్యనీకె యమినోళ్ల తీరుగ ఎగవడ్డరు" అనుకుంట కుమిలి కుమిలి ఏడ్వబట్టింది.

మాయమ్మ గప్పున మా సంగవ్వ దగ్గరికి పోయి రెండు బుజాలు గట్టిగ వట్టుకొని "ఇది ఏడిసె సమెముకాదు. నీవిట్ల గట్టిగ ఏడిస్తె మందింటరు. ఆనోట ఈనోట వడి పెద్దోల్లదాక వోతది. అల్లకు తెలిసిందంటె తండ్రి బిడ్డ ఊరుదాటుడు కాదు. ఏడ్వకు మైయమ్మగద జెర మనసు గట్టిగ జేసుకో గదా" అన్నది. "ఎందుకేమ్మ ఏడుస్తవ్! మనదేవుడు మనెంబడే ఉన్నడు. ఎంతదాక శాతనైతె అంతదాక వోదం గాని నాపిల్లను సెరలవెట్టను. అయితా యెనా" అన్నడు మయప్ప.

సంగవ్వ ఒక్కసారి నెత్తి మీదికి లేపి మమ్మల జూసింది. ఎర్రగా సింతనిపుకలోలే మెరుస్తున్న కండ్లను తుడ్సుకుంట "గంటెకొడుక, నాబొడ్డుకాడి మాటజెప్పితివి. మన కాందాన్‌కు ఈ పని ఎర్కలేదు. మన పిల్లను జోగిని చెయ్యద్దు. మాయమ్మ మా అవ్వ. మునవ్వలు ఎవ్వంతోని గింత ఏలెత్తి సూపెట్టించుకొనలే. అల్లు ఎంత బలిమి జేసిన ఈ పనికి తలొంచకు. ఆఖర్కి నీ మెడ మీద కత్తి వెట్టినా నీమాట మీద నీవుండాలె కాందాన్ ఇజ్జత్ నిలవెట్టాలె కొడుక" అన్నది.

ఈ రస రస ఏందో ఒక్కటీ మేల్మమైతలేదు. ఈ జోగినీ ఏంది? ఇప్పుడడుగుదమంటె మనసొప్ప కొచ్చింది. మెల్లగ అదే తెలుస్తది అనుకున్న కని మనసు ఆగకొచ్చింది. వాళ్ల మాట్లను ఇనుకుంట ఉన్న గంతె. కాని నాగురించి ఊర్లో ఏమో అనుకుంటున్నరు. అది పెద్ద పరిక్కంపనే ఉన్నట్లున్నది. గందుకె మావోళ్లు గింతగావం దడ్సుకుంటన్నరని మాత్రం మేల్తమయింది.

"ఇదంత అంగలార్సుకుంట కూసుంటే తెల్లార్తది. జెల్ది బయట వడుండి" అన్నది మైయమ్మ.

మైయప్ప ఉతికిపెట్టిన తెల్లపంజ, అంగి తొడుక్కున్నడు. సొడుంగేతల రుమాలి, నల్లగొంగడి బుజంమీదేసుకున్నడు. ఒక సేతుల బప్ప, ఇంకో సేతుల గెంట్లకట్టే పట్టుకున్నడు. మేం పొయ్యేముందల

మయప్ప సంగవ్వ కాళ్ళు మొక్కిండు. నన్నూ మొక్కమన్నడు. నేను ఒంగి సంగవ్వ కాల్లమీద వడిన. "సల్లగ వొయ్యిరండి కొడుక పొయిన పని నిర్దగావాలె దేవుడా" అని నన్ను దీవించుకుంటనే దేవునికి మొక్కింది. మాయమ్మనేమో మాతమ్మున్ని, మాయన్నను నిద్రలేపి "సెల్లలు హాస్టలుకు పోతున్నది, సాగనంపుదురు లేవుండి కొడుక". అని వాళ్లను నిద్రనుండి లేపి మరీ నాకాళ్లు మొక్కిచ్చింది. మాకు 'జతునం' అని చెప్పి సాగనంపిండ్రు.

ఇక సలి సప్పుడు లేకుండా కేరి, వాడ, ఊరు నుండి బయట వడినం. అప్పుడు మూడు జాముల రాతిరి అయింది. ఇంకా పొద్దు సుక్కవొడ్వలేదు, గొర్తికొయ్యలు ఇంకా సెక్కుజెదరలేదు. పండోలె వెన్నెల కాస్తున్నందున తొవ్వ బాగానే కనిపిస్తున్నది. మైయప్ప ముందల, ముందల పోతున్నడు. నేను వెంట వెంట నడుస్తున్న. లేదు మాయప్ప నడుస్తున్నడు. నేను ఉర్కుతున్న. అవి దారులు కావు. వరిసేలల్ల సన్న ఒరాలు పచ్చి పచ్చిగ బుర్ద బుర్దగ ఉన్నాయి. నారుమడుల్ల కప్పలు సందువోకుండా బెక బెక మంటున్నయి. మేం నడుస్తుంటె ఒరాల మీదున్న కప్పలు, నీరుకట్టెపాములు వరి బందాలల్లకు దుంకుతున్నయి. మేము తెల్లారెటాల్లకు ఊరి పొలిమెరను దాటాలె, మంబపూరు తామరపూల చెరువును దాటి కిలోమీటరుదూరం నడ్వాలె. గప్పుడె తాండూరుకు పొయ్యే బస్సును అందుకుంటం. సట సట నడుస్తునే ఉన్నం. మధ్య మధ్యన తగిలే నీటి కాల్వలను మైయప్ప ముందు బారెడు అంజలో దుంకుతున్నడు. ఎంటకెల్లి నా చేయిని పట్టుకొని దాటించుకుంట పైలం కొడుక, బద్రంకొడుక అని జెపుతున్నడు. మొత్తానికి బసొచ్చెయాల్లకు సడాక్కు చేరుకున్నం.

తరగతిలో చర్చించాల్సిన అంశాలు

మీరు ఈ రెండు కథలూ చదివారు కదా, ఇప్పుడు వీటి గురించి ఆలోచిద్దాం.

1. రడం కథలోని అమ్మాయికి తన చుట్టూ జరుగుతున్న విషయాలు నచ్చాయా? వాళ్ళ అమ్మ చెప్పిన విషయాలు, ఆమె నేర్పే క్రమశిక్షణ నచ్చుతుందా? లేదా?

2. మంచిగా ఉండాలనే నియమం అమ్మాయిలకి అబ్బాయిలకి సమానంగా వర్తిస్తుందా?

3. మంచి అమ్మాయికి ఉండాల్సిన లక్షణాలు ఏమిటి? మంచి అబ్బాయికి ఉండాల్సిన లక్షణాలు ఏమిటి? మీరు రాసిన జాబితాలో ఇద్దరికి ఒకటే లక్షణాలు రాసారా? లేక వేరు వేరుగా ఉన్నాయా?

4. వేరు వేరుగా ఉంటే, ఈ తేడాలు ఏమిటో మీ తోటి విద్యార్థులతో చర్చించండి.

5. 'పవిత్రత', 'పాతివ్రత్యం', 'కన్యాత్వం' - ఈ మాటలు విన్నారా? వీటి అర్థాలు తెలుసా? ఇవి అమ్మాయిలకి అబ్బాయిలకి ఇద్దరికి ఉండవలసిన లక్షణాలేనా? కాదా?

6. ఇప్పుడు మనం 'అమ్మాయి' సినిమా మళ్ళీ చూసి, స్త్రీత్వం, ఆడపిల్లగా పెరగడం గురించి చర్చిద్దాం.

## 2.3 పురుషుడిగా ఎదగడం

'మగపిల్లవాడిగా పెరగడం' అనే ఈ వ్యాసంలో ప్రముఖ విద్యావేత్త ఆచార్య కృష్ణకుమార్ తన బాల్యంలోకి తొంగి చూసి రెండు విషయాలను అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తారు. అవి ఏమిటంటే: *(1)* మన సమాజంలో పురుషుడిగా జీవించటం అంటే అర్థం ఏమిటి? *(2)* సమకాలీన సమాజంలో మగ పిల్లలు, ఆడపిల్లలు; స్త్రీలు, పురుషులు మధ్య సంబంధాలని మెరుగుపరచడంలో స్కూళ్ళు పోషించగలిగే పాత్ర ఎంత? సమాజంలో కానీ, స్కూళ్ళలో కానీ, స్త్రీలని పురుషుల నుంచి, అబ్బాయిల్ని అమ్మాయిల నుంచి వేరు చెయ్యడం చాల పెద్ద సమస్య. అమ్మాయిల్ని సురక్షిత ప్రాంతాలకి మాత్రమే పరిమితం చేస్తారు. వాళ్ళు ఆటలు ఆడుకోవడాన్ని, బహిరంగ ప్రదేశాల్లో స్వేచ్ఛగా తిరగడాన్ని ప్రోత్సహించరు. అదే అబ్బాయిలైతే, బహిరంగ ప్రదేశాల్లో హాయిగా ఆడుకుంటారు; వీధులన్నీ తమవే అనుకుంటారు. అమ్మాయిలతో రోజువారీ కలిసి మెలిసి తిరిగే అవకాశాలు లేని అబ్బాయిలు అసలు అమ్మాయిలు మనుషులు అనే విషయాన్నే మర్చిపోతారు. వారికి అమ్మాయిలు ఏ మాత్రం అర్థం కాని పెద్ద చిక్కుముడిలాగా, అంతుపట్టని రహస్యం లాగా మిగిలిపోతారు. పెద్ద వాళ్ళ సహాయం లేకుండా ఈ రహస్యాన్ని ఛేదించటానికి అబ్బాయిలు ఎన్నో అవస్థలు పడతారు. పెద్దవాళ్ళయ్యేటప్పటికి ఆడవాళ్ళంటే కొంత భయం పెంచుకుంటారు. అంతే కాదు, స్త్రీలతో సంబంధాలంటేనే వారిపై అధికారం చలాయించడం లేదా నియంత్రించడం మాత్రమేనన్న అవగాహనకి వస్తారు.

మగపిల్లల్నీ, ఆడపిల్లల్నీ పెంచడంలో ప్రస్తుత సాంప్రదాయ సామాజిక రీతులు, పద్ధతులు ఎన్నో సమస్యలకి దారి తీస్తున్నాయి కాబట్టి, స్కూళ్లలో ప్రత్యామ్నాయ సాంఘికీకరణ జరగాలని ఈ వ్యాసం చివరిలో కృష్ణకుమార్ సూచిస్తారు. అంటే చదువు ద్వారా సమాజం పిల్లల్ని స్త్రీలుగా, పురుషులుగా తయారు చేయటానికి అవలంబిస్తున్న సాంప్రదాయ పద్ధతులని పూర్తిగా మార్చాలి అంటారు. ఈ అధ్యాయంలో 'రడం' కథలోని భాగం, డా.అంబేడ్కర్ బాల్యానుభవాలు, ఖదీర్‌బాబు రాసిన కథ ఈ మూడు ముందుకు తీసుకొచ్చి, చర్చించే సామాజిక అసమానతల గురించి ఆలోచించటానికి మీకు "ప్రత్యామ్నాయ సాంఘికీకరణ" అనే భావన సహాయపడుతుంది.

క్రింద ఇచ్చిన పాఠాన్ని చదివేటప్పుడు ఆలోచించాల్సిన అంశాలు:

- అబ్బాయిలు : ఈ వ్యాసంలో మగపిల్లాడిగా పెరగడం గురించిన వర్ణన మీ అనుభవానికి దగ్గరగా ఉన్నదా? లేకపోతే ఎందుకని?
- అమ్మాయిలు : ఈ పాఠంలో ఉన్న వివరాలు మీకు అబ్బాయిల్ని ఇంకొంచెం బాగా అర్థం చేసుకోవడంలో ఉపయోగిస్తాయా?

### మగపిల్లవాడిగా పెరగడం

నేను ప్రాథమిక విద్య పూర్తి చేసుకుని ఆడపిల్లలు, మగపిల్లలు కలిసి చదివే ప్రాథమిక పాఠశాల నుండి మగపిల్లలు మాత్రమే వుండే ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలో చేరాల్సి రావటం అనేది నా జీవితంలో ఒక పెద్ద మలుపు. ఇది ప్రపంచంలో స్త్రీలు, పురుషుల స్థానాల గురించి నా చిన్న తనంలో ఒక అవగాహన ఏర్పడటానికి దారి తీసిన ప్రధాన సంఘటన. అప్పటి వరకు అమ్మాయిలు మాలాంటి మామూలు పిల్లలే అని ఆలోచించటానికి అలవాటు పడిన నాకు విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కూడా మగవాళ్ళే ఉండే ఈ పాఠశాలలో చేరాల్సి రావడం తీవ్రంగా కలవర పెట్టింది. అకస్మాత్తుగా ఆడపిల్లల నుంచి పూర్తిగా వేరుపడడం నేను మొదట్లో జీర్ణించుకోలేకపోయాను. అయితే కొంత కాలానికి అసలు ఆడపిల్లలంటే ఒక అంతుపట్టని రహస్యం అనే భావన ఏర్పడింది. చివరికది అమ్మాయిలతో సంబంధాలు ఏర్పరచుకునే యుక్త వయసు వచ్చే వరకూ అటువంటి ప్రమాదం నుండి మమ్మల్ని మేము కాపాడుకోవటానికి వేరుగా ఉండటం సంఘం మాకు అందించిన రక్షణ కవచం అనే నిర్ధారణకు దారి తీసింది. అయితే, ఈ విధంగా మాకు మేము సర్ది చెప్పుకోవడానికి కొన్ని సంవత్సరాలు పట్టింది... ఆ ప్రక్రియ అంతా చాలా చికాకు, అలసట కలిగించింది. అంతే కాక, దానికోసం విపరీతమైన మానసిక శక్తిని కూడగట్టుకోవాల్సి వచ్చింది. అమ్మాయిల గురించి మాకున్న సందేహాలకి, ప్రశ్నలకి జవాబులు ఇవ్వటానికి పెద్దలెవరూ సిద్ధంగా లేకపోవడంతో, అమ్మాయిలు, వాళ్ళ నుండి మేము వేరు పడటం మాకు పెద్ద చిక్కు ప్రశ్నలుగా తయారయి కూర్చున్నాయి.

#### ఆడపిల్లలంటే ఒక పెద్ద అంతుపట్టని రహస్యం:

ఆడపిల్లల స్కూళ్ళకీ, అబ్బాయిల స్కూళ్ళకీ నిర్మాణంలోనే తేడాలుండేవి. ఆడపిల్లలు ఆడుకునే ఆవరణ వారి స్కూలు మధ్యలో ఉండేది. ఎవరికీ కనపడకుండా, సురక్షితంగా ఉండే ఆ స్థలంలోనే వాళ్ళు ఆడుకొనేవాళ్ళు. ఆడుకునేటప్పుడు వాళ్ళ అరుపులు, కేకలు విరిగిన గోడ సందుల్లో నుంచి మాకు స్పష్టంగా వినపడేవి. ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా నాకు ఇప్పటికీ ఆ అరుపులు గుర్తొస్తాయి... ఆ గోడ ఎక్కి వాళ్ళని చూద్దామా అని మాకు చాలాసార్లు అనిపించేది. ఆవరణ చుట్టూ గుండ్రంగా కట్టి ఉన్న వాళ్ళ తరగతి గదులూ, వాటి వెనకున్న అశోకా చెట్లూ, ఆ గోడ... అమ్మాయిల బడి...సూత్రప్రాయంగా, అన్నీ 20 అడుగుల ఎత్తుగా ఉన్న గేటు ద్వారా మాకు అందుబాటులో ఉండేవనుకోండి. కాకపోతే ఆ గేటుని రెండుసార్లు మాత్రమే తెరిచేవారు: పొద్దున్న అమ్మాయిలని స్కూల్ లోపలికి రానివ్వడానికి, సాయంత్రం వాళ్ళని ఇళ్ళకి వెళ్ళనివ్వడానికి. అబ్బాయిల బడి లోపల అలాంటి ఆవరణ లేదు. పెద్ద ముఖద్వారం కూడా లేదు. స్కూల్‌కి ఆనుకొని ఉన్న విశాలమైన మైదానంలో మేము ఆడుకొనే వాళ్ళం...మమ్మల్ని బడి లోపల బంధించారని అనుకోవడానికి ఎటువంటి ఆస్కారం లేదు.

అబ్బాయిల స్కూళ్ళకి, అమ్మాయిల స్కూళ్ళకి భవన నిర్మాణంలోనే ఇటువంటి తేడాలు వైవిధ్యాలు ఉండాలనుకొనే సంస్కృతి ఇప్పటి వరకూ ప్రబలి ఉంది.

ప్రతి సాయంత్రం, వందల మంది అమ్మాయిలు 6-7 మంది కలిసిన జట్లుగా వాళ్ళ వాళ్ళ ఇళ్ళకి వెళ్ళడం మేము చూసేవాళ్ళం. అందంగా అమర్చినట్లు వుండే ఆ చిన్నపట్నం ఇరుకు సందుల్లో నుంచి వెళ్ళేవారు. ఏదో ముఖ్యమైన పని వాళ్ళ కోసం ఎదురు చూస్తోందేమో అన్నట్లు గబా గబా నడుస్తూ వెళ్ళే వాళ్ళు. ఇక మా సంగతి కొస్తే, రోడ్లు మాకు ఎన్నో విధాలుగా ఉపయోగపడేవి - ఆడుకోవటానికి, నించొని దిక్కులు చూడ్డానికి, పరుగులు పెట్టడానికి, మా సైకిళ్ళు ఎన్నిరకాలుగా నడపచ్చో కనుక్కోడానికి, అవసరమైన ప్రయోగాలు చెయ్యడానికి.

అమ్మాయిలకి అలా కాదు. వాళ్ళకి రోడ్డు ఉండేది ఇంటికి తొందరగా నడిచి వెళ్ళడానికి మాత్రమే. ఆ ఒక్క పనికి కూడా వాళ్ళు, పాపం గుంపులు, గుంపులుగా నడిచి వెళ్ళేవాళ్ళు. ఏదో అత్యవసరమైన పని ఉన్నట్లు నడిచే వారి తీరులో ఎవరైనా ఏడిపిస్తారనే భయం దాగి ఉండేదనుకొంటా. అటువంటి 'మూగ' (ఆడ) గుంపుల్ని ఏళ్ళ తరబడి చూసి చూసి మనుషులందరూ కోరుకొనే వ్యక్తి స్వేచ్ఛకు అసలు అర్థం లేదేమో అని నేను అనుకునేవాడిని; నెమ్మదిగా నేను అమ్మాయిలు అసలు స్వతంత్ర వ్యక్తులు కాదు అనే భావనని నమ్మడం మొదలు పెట్టాను...

**ఆధిపత్యం**

మాధ్యమిక పాఠశాల చివరి సంవత్సరం వచ్చేసరికి, మాలో చాలా మందికి, మగవాళ్ళం కాబట్టి పొగరుబోతుతనంతో ప్రవర్తించాలి; ఆకారంలో పెద్దగా, భీకరంగా కనపడాలి అనే ఆలోచనలు ఉండేవి; వాటితోపాటు ఆడవాళ్ళంటే లోతుగా పాతుకొని ఉన్న భయం మిళితమై ఉండేది. వయస్సులో మా కంటే పెద్దవాళ్ళైన అబ్బాయిలు పెళ్లి గురించి మాతో - అదొక పెద్ద సాహసమనీ, అనేక ప్రమాదాలతో కూడుకున్నదనీ చెప్పేవారు. బ్రహ్మచారులైన ప్రసిద్ధ భక్తి యుగం నాటి ఋషులు, కవుల గురించి మా పాఠ్యపుస్తకాల్లో ఎన్నో గేయాలు, నాటకాలూ, ఉపన్యాసాలూ మేము చదివాం. వారి జీవితాల్లో, వ్యక్తిగత అభివృద్ధిలో స్త్రీలతో సంబంధం లేకపోవటం ముఖ్యమైన పాత్ర పోషించింది అన్న విషయం బాగా గ్రహించాం.

ఒక స్త్రీకి దగ్గర అవ్వాలంటే ఉన్న ఒకే మార్గం పెళ్లి అనీ; అయితే ఆ ఒక్క మార్గం నిండా అన్ని సవాళ్ళు, ప్రమాదాలు ఉండటం అన్యాయం అనీ మాకు అనిపించేది. అసలు ఈ సవాళ్ళు ఏంటో ఎవరికీ తెలియదు కానీ, 'ఎట్టి పరిస్థితుల్లోనూ, ఏ అమ్మాయితోనూ ఓడిపోకూడదు'. అనే ఏకైక అవగాహన మాలో ఏర్పడింది, ఆమె మీద ఏదో విధంగా ఆధిపత్యం చెలాయించాలి. మగవాళ్ళు తమ సామర్థ్యాల గురించి ప్రగల్భాలు చెప్పుకోవడం చూ[illegible] కదా. వయస్సులో మాకంటే పెద్ద వాళ్ళయిన [illegible] అబ్బాయిలు హనుమంతుణ్ణి, తర్వాత, శివుణ్ణి [illegible] - ఈ దేవుళ్ళు మగవాళ్ళ దేవుళ్ళని వాళ్ళు [illegible] వాళ్ళు. సుప్రసిద్ధ హిందీ కవి, హరివంశరాయ్ బచ్చన్ [illegible] చరిత్ర (క్యా భూలూ, క్యా యాద్ కరూ) లో పెళ్లి [illegible] నెలల తరబడి తను అనుభవించిన భయాందోళన[illegible] వివరంగా రాసారు.

మగపిల్లవాడిగా పెరిగే క్రమంలో ఒక ముఖ్య అంశం - అ[illegible] వస్తువులుగా చూడాలి అనే భావజాలాన్ని నేర్చుకోవ[illegible] 'నేర్చు కోవడం' అని ఎందుకు అంటున్నానంటే, నా [illegible] అమ్మాయిలని వస్తువులుగా చూడాలనుకోక ముందు నా [illegible] నా భావన వేరేగా ఉండేదని నాకు స్పష్టంగా తెలు[illegible] మాకు ఇలా ఆలోచించాలని ఎవరు నేర్పించారు? [illegible] తోటి మగపిల్లలు. ఎందుకంటే, మాకు అమ్మాయిలతో [illegible] పరిచయం ఉండేది కాదు... చుట్టాల ఇళ్ళల్లో ఆడపిల్ల[illegible] ఇతర అమ్మాయిలతో మేము అసలు మాట్లాడే వాళ్ళ[illegible] ఇక అక్క చెల్లెళ్ళ విషయాని కొస్తే, మేము వాళ్ళని [illegible] చూసే వాళ్ళం కాదు.

మాకు వందలాది మంది అమ్మాయిలు ప్రతి రోజా [illegible] కానీ వాళ్ళతో ఏదో ఒక రోజు మాట్లాడవచ్చు అనే ఆ[illegible] మాలో ఉండేది కాదు. సినిమా పోస్టర్లు చూసేవాళ్ళం, [illegible] కొన్ని సినిమాలు కూడా. వాటిలో మాకు కనబడింది [illegible] బొమ్మలు మాత్రమే, సజీవమైన వ్యక్తులు కాదు. [illegible] చదివేవాళ్ళం. కొంత అశ్లీల సాహిత్యం కూడా. ఇక వాటి[illegible] ఎటువంటి ఆనందంగానీ, విషాదం గానీ అనుభవించ[illegible] పదార్థాలలాగా చిత్రీకరించే వాళ్ళు. మా చుట్టూ జరిగిన [illegible] లన్నిట్లో (ఆడవాళ్ళ మధ్య మాటల్లో కూడా) స్త్రీలు [illegible] సమస్య అనే భావనని వెలిబుచ్చేవారు. వయస్సులో పెద్ద[illegible] స్త్రీల సంభాషణలలో కూడా అమ్మాయిలు పరాయి సొ[illegible] వ్యాఖ్యానించడం నేను చాలాసార్లు విన్నాను.

అబ్బాయిలు అమ్మాయిల గురించి వాడే బూతు మా[illegible] పెద్దవాళ్ళ ముందు, ఒకోసారి టీచర్ల ముందు కూడా [illegible] మాటల ప్రభావం మా మీద చాలానే ఉండింది. వీటిలో [illegible] వరకూ లైంగిక సంపర్కం గురించి పరోక్షంగా వాడిన మా[illegible] ఉండేవి. వివిధ రకాల అబ్బాయిల అనుభవాల బట్టి అవి [illegible] వేరుగా ఉండేవి; ఎటువంటి అమ్మాయిలతో సెక్స్ సంబం[illegible] పెట్టుకొన్నారో అనే దాన్ని బట్టి, అబ్బాయిల శక్తి సామర్థ్య[illegible] అంచనా వేయడం నేర్చుకొన్నాం. క్లుప్తంగా చెప్పాలంటే [illegible] చిన్నతనంలో అమ్మాయిలు, స్త్రీలూ సెక్స్‌కి పనికొచ్చే వస్తు[illegible] అనే శక్తివంతమైన భావజాలం మధ్య నేను పెరిగాను...

వ్యక్తులుగా వారి అనుభూతులు, కోరికల గురించిన విశ్లేషణకి, ఆలోచనకే తావు వుండేది కాదు.

## ప్రత్యామ్నాయ సాంఘికీకరణ

ఈ రకమైన చర్చ జరిపినప్పుడు, పిల్లల్ని సంఘంలో వ్యక్తులుగా మలిచే క్రమం, అంటే సాంఘికీకరణ కరుడు కట్టిన ప్రక్రియలా కనిపిస్తుంది. దాన్లో కొత్త ఆలోచనలు రావటానికి తావు లేదేమో అనిపిస్తుంది. దీనికి కారణం అందరిలో సాధారణంగా ఉండే ఒక ప్రధాన స్రవంతి భావజాలం: సంఘం, స్కూలూ ఒకే రీతిలో పిల్లల్ని సంఘజీవులుగా తీర్చి దిద్దాలనే ఆలోచన; దాన్ని పెంచి పోషించే వాతావరణం. ఇటువంటి ఆలోచనని సమర్థిస్తే, ప్రస్తుత సమాజం జెండర్ పరంగా పిల్లలకి నేర్పే అసమాన బాధ్యతల్ని, ప్రవర్తనల్నీ చదువు ద్వారా మార్చగలిగే అవకాశాన్ని మనం కోల్పోతాం. కానీ విద్యావేత్తలు చాలా మంది చదువు అంటేనే మార్పుకి అవసరమైన ఆయుధం అని ప్రపంచానికి చాటి చెప్తూ ఉంటారు కదా. మరి ఇటువంటి ద్వంద్వనీతుల నుంచి బయటపడే మార్గం లేదా?

'ప్రస్తుతమున్న సాంఘికీకరణని పూర్తిగా వ్యతిరేకించడం స్కూలు బాధ్యత' అనే ప్రతిపాదనని ముందుకు తీసుకురావటం ఒక ముఖ్యమైన మార్గం. అంటే, స్కూల్లో నేర్పే ఆలోచనలకి, జరిగే చర్చలకి, ఇవే విషయాల పట్ల కుటుంబం మరియు సమాజం అవలంబించే పద్ధతులు, ఆలోచనలు, రీతులకి మధ్య ఏమాత్రం పొంతన ఉండాల్సిన అవసరంలేదు. అంతే కాదు, వాటి మధ్య వైరుధ్యం ఉండటం అవసరం కూడా.

ఇటువంటి ఆలోచనా స్ఫూర్తితో మనం స్కూళ్ళు చేయాల్సిన ప్రత్యామ్నాయ సాంఘికీకరణ ప్రక్రియ గురించి ఇంకా లోతుగా విశ్లేషణ చెయ్యాలి. యుక్త వయస్సులో ఉన్న ఆడ, మొగ పిల్లలు కలిసి తిరగకూడదు అనే భావన సమాజంలో ఉంటే, స్కూళ్ళలో వాళ్ళు కలిసివుండటానికి అవకాశాలు కల్పించాలి. అట్లాగే, బయట ప్రపంచం ఇవి ఆడ పనులు, ఇవి మగ పనులు అనే మూస ధోరణులను సృష్టిస్తే, స్కూళ్ళు తమ దగ్గర పని చేసే పెద్ద వాళ్ళు ఆయా మూస ధోరణులలో పని చెయ్యకుండా, వాటిని పాటించకుండా చూడాలి, వాటిని ప్రశ్నించడం నేర్పాలి. స్కూలు బయట సెక్స్ గురించిన జ్ఞానం నిషిద్ధం కాబట్టి, స్కూళ్ళలో పిల్లలకి అటువంటి విజ్ఞానం అందచేయాలి.

సినిమాలు, టీవీ ప్రకటనలు స్త్రీ-పురుషుల గురించి తిరోగామి, సంప్రదాయ చిత్రీకరణలతో డబ్బు చేసుకుంటున్నాయి అందుకనే కనీసం స్కూల్, అంటే పాఠ్య పుస్తకాలలో, ఇతర రచనల్లో స్త్రీలు పురుషుల గురించి ఇటువంటి బూజు పట్టిన రెడీ మేడ్‌చర్చలు, సంభాషణలు వుండకూడదు. స్త్రీలు, పురుషులు తమ ఉనికి కోసం పడే సంఘర్షణని, జీవితాలలో చేసే పోరాటాలని అర్థం చేసుకోవటానికి అవసరమయ్యే ప్రతీకలు, వ్యాసాలూ ఉండేటట్లు చూడాలి. విద్యార్థులు వాటిని చదివి, వాటి గురించి ఆలోచించడానికి ఇష్టపడేటట్లు చూడాలి.

ప్రస్తుతం ప్రబలి ఉన్న విలువలని అందరూ పాటించాలని సమాజం పట్టుపడితే, దీనికి వ్యతిరేకంగా ప్రతి విషయాన్నీ ప్రశ్నించగల సంస్కృతిని, కొత్త ఆలోచనలని ఆచరణలో పెట్టడానికి కావాల్సిన అవకాశాలనీ పిల్లలకి అందించాల్సిన బాధ్యత స్కూళ్ళదే. ఇవన్నీ అయ్యే పనులు కావంటారా? అయితే, ప్రస్తుతం మన సమాజంలో స్త్రీల స్థితిగతుల్ని, వారికి సమాజం అంటగట్టిన పాత్రలని మార్చటం అంతకంటే కష్టసాధ్యమైన పని అని గుర్తుంచుకోండి.

**తరగతిలో చర్చించాల్సిన అంశాలు:**

1. మీలో ఎంత మంది అబ్బాయిల స్కూళ్ళల్లో,అమ్మాయిల స్కూళ్ళల్లో చదువుకున్నారు?

2. అలా వేరు వేరుగా చదవడం అబ్బాయిలు,అమ్మాయిలు వివిధ సందర్భాల్లో మామూలుగా కలవడానికి అడ్డంకి అవుతుందనే కృష్ణకుమార్ విశ్లేషణతో మీరు ఏకీభవిస్తారా?

3. అబ్బాయిలు, అమ్మాయిలు అస్సలు కలవకపోవటం అబ్బాయిల్లో అమ్మాయిలంటే ఒక రకమైన భయాన్ని సృషిస్తుంది అని కృష్ణకుమార్ అంటారు. దీనికి అమ్మాయిలపై జరిగే హింసతో సంబంధం ఉంది. ఈ వ్యాఖ్య గురించి జాగ్రత్తగా ఆలోచించండి.

4. రచయిత 'ప్రత్యామ్నాయ సాంఘికీకరణ' గురించి చర్చిస్తారు. మీ చుట్టుపక్కల ఎక్కడైనా అది జరుగుతోందా? ఈ కోర్సు కూడా ప్రత్యామ్నాయ సాంఘికీకరణ కోసం జరిగే ప్రయత్నాలలో ఒకటి. మీరు దీనితో ఏకీభవిస్తారా?

## 2.4 కుల వివక్షలో మొదటి పాఠం

డా॥ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ (1891-1956) స్వతంత్ర భారత దేశానికి మొట్టమొదటి న్యాయ శాఖా మంత్రనీ, మన రాజ్యాంగ నిర్మాతనీ, కోట్లాది మంది దళితులు ఆయనను తమ ప్రతినిధిగా భావిస్తారనే విషయాలు అందరికీ తెలిసినవే. ఇక్కడ చిన్న తనంలో తనకి ఎదురైన ఒక అనుభవం గురించి ఆయన స్వయంగా రానుకొన్న ఒక చిన్న ఉదంతాన్ని మీ ముందు ఉంచుతున్నాం.

అంబేద్కర్ కుటుంబం మహరాష్ట్రలోని రత్నగిరి జిల్లాకి చెందింది. పుట్టుకతో మహార్ కులానికి చెందిన అంబేద్కర్ తండ్రి ఆ కులవృత్తిని వదులుకుని బ్రిటిష్ సైన్యంలో సైనికుడిగా పనిచేసారు. సైన్యం నుంచి పదవీ విరమణ చేసాక గోరెగావ్ అనే చిన్న పట్నంలో అకౌంటెంట్‌గా పనిలో చేరారు. ఆయన్ని చూడటానికి అంబేద్కర్, ఆయన అన్న, ఇంకో ఇద్దరు పిల్లలూ కలిసి తాము నివసించే దపోలీ అనే గ్రామం నుంచి గోరెగావ్ పట్నానికి వేసవి సెలవల్లో వెళ్ళినప్పుడు వారికెదురైన అనుభవాలను ఈ పాఠం వర్ణిస్తుంది. ఈ సంఘటనతో సమాజం 'తనను అంటరాని వాడిగా పరిగణిస్తుంది' అని నేర్చుకొన్నాని ఈ ఉదంతం చివరిలో అంబేద్కర్ విశ్లేషిస్తారు.

### "ఈ సంఘటన జరిగినప్పుడు నాకు 9 ఏళ్ళు"

....మా ప్రయాణం కోసం పెద్ద ఎత్తున తయారీలు జరిగాయి. ఇంగ్లీష్ వాళ్ళు వేసుకొనేటటువంటి షర్టులు కుట్టించుకోవడం, జరీ అంచులతో తళ తళా మెరిసిపోయే టోపీలు, కొత్త బూట్లు కొనుక్కోవడం, పట్టు అంచులున్న ధోతీల కోసం ఆర్డర్ చెయ్యడం... మొదలైనవి. మా నాన్నగారు ప్రయాణం గురించిన వివరాలన్నీ మాకు అందించి, మేము ఏ రోజు బయలుదేరుతున్నామో ఆయనకి తెలియచేస్తే తాను రావటమో, తన ఆఫీసులో పనిచేసే బంట్రోతుని స్టేషన్‌కి పంపించో గోరెగావ్ క్షేమంగా చేరేలా చూస్తానన్నారు.

సతారాలో మా ఇంటి నుండి స్టేషన్ షుమారు 10 కిలోమీటర్లు ఉంటుంది కాబట్టి మేము ఒక గుర్రబ్బండీలో స్టేషన్‌కి వెళ్ళే ఏర్పాటు చేసుకొన్నాం. ఈ ప్రయాణం కోసం కుట్టించుకొన్న కొత్తబట్టలు వేసుకుని, ఎంతో ఆనందంగా ఇంటి నుండి బయలుదేరాం.

స్టేషన్‌కి చేరంగానే మా అన్న మా అందరికీ టిక్కెట్లు కొని, నా చేతిలో, మా అక్క కొడుకు చేతిలో తలా రెండు అణాలు పెట్టాడు - ప్రయాణంలో మాకిష్టం వచ్చినట్లు వాడుకొనే మా చిల్లర డబ్బులవి. తక్షణమే మేము జల్సాగా ఖర్చుపెట్టటం మొదలు పెట్టాము. మా కిష్టమైన నిమ్మరసం సీసా చెరొకటి కొనుక్కొన్నాం. స్టేషన్ మాస్టారు ఈల వేసిన వెంటనే అది మమ్మల్ని ఎక్కడ వదిలేసి వెళ్తుందోనని భయంతో పరిగెత్తుకెళ్ళి రైలు ఎక్కేసాం. గోరె దగ్గరలో ఉన్న మసూర్లో మేము రైలు దిగాలని చెప్పారు.

రైలు మసూర్ చేరే సరికి సాయంత్రం 5 గంటలు అయ్యి కొద్ది నిముషాల్లో రైలు దిగిన తోటి ప్రయాణికులందరూ వారి ఇళ్ళకి వెళ్ళిపోయారు. మేం నలుగురు అబ్బాయిలం మా ప్లాట్ ఫారం మీద మిగిలాం. మా నాన్న గారు లేదా ఆ పంపిస్తానన్న బంట్రోతు వచ్చి మమ్మల్ని తీసుకెళ్తారని ఎదు చూస్తూ చాలా సేపు అలాగే నిలబడ్డాం కానీ మా కోసం ఎ రాలేదు.

ఒక గంట గడిచాక, స్టేషను మాస్టారు మా దగ్గరకొచ్చి " టిక్కెట్లు చూపించండి" అని అడిగాడు. మేము అవి చూపిం గోరెగావ్ వెళ్ళాలని, మా నాన్నగారు, లేదా ఆయన బంట్రో వస్తారనుకొన్నాం కానీ వాళ్ళు రాలేదని, మాకు గోరెగావ్ ఎ వెళ్ళాలో తెలియదనీ విడమర్చి చెప్పాం. మేము మంచి బట్ట వేసుకొని ఉన్నాం కదా, అంతేకాదు, మేం మాట్లాడే తీరు చూ ఎవరూ మేము అంటరాని వారమని అనుకోరు. నిజానికి స్టేషన్ మాస్టారు మేము బ్రాహ్మల పిల్లలం అనుకున్నాడు....మా ఎదురైన దుస్థితి గురించి చాలా బాధ పడ్డాడు కూడా.

తదుపరి అందరి హిందువుల్లాగే ఆయన కూడా మమ్మల్ని "మీ ఏ కులస్థులు?" అని అడిగాడు. నేను ఒక్క క్షణం కూడా ఆలోచిం కుండా 'మేం మహార్లం' అని చెప్పేసాను. ఆయన నిశ్చేష్టు పోయాడు. మొహం రంగు మారిపోయింది. ఆయనకి మమ్మ చూసి ఏదో తెలియని ఏవగింపు కల్గిందని మాకు అర్థమయిం నా జవాబు విన్న వెంటనే, వడి వడిగా అడుగులేసుకొంటూ గది వైపు వెళ్ళిపోయాడు. మేము ఏం చెయ్యాలో తోచక అక్క నిల్చొని ఉండి పోయాం. 15-20 నిముషాలు గడిచాయి; సూర్యు అస్తమించ బోతున్నాడు. మా నాన్న గారు రాలేదు, ఆయ బంట్రోతూ రాలేదు. ఇప్పుడు ఈ స్టేషన్ మాస్టారు కూ వెళ్ళిపోయారు. మాకు ఆందోళన పెరిగి పోయింది. ప్రయాణ మొదట్లో ఉన్న ఆనందం కాస్తా ఆవిరై, విచారం చోటుచేసుకుం

ఇంకో అరగంట గడిచాక, స్టేషన్ మాస్టారు మళ్ళీ మాదగ్గరికొ "ఇప్పుడు మీరు ఏం చెయ్యాలనుకొంటున్నారు?" అని అడిగా గోరెగావ్ ఎక్కువ దూరం కాకపోతే, ఏదైనా ఎడ్ల బండి అద్దె దొరికితే, వెంటనే బయలు దేరడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పా అద్దెకి వచ్చే ఎడ్ల బండ్లు అక్కడ చాలానే ఉన్నాయి కానీ, మేము మహార్ కులస్తులం అని నేను స్టేషన్ మాస్టారికి చెప్పిన మా వాళ్ళకి చేరినట్లుంది. వాళ్ళలో ఒక్కరు కూడా మమ్మల్ని త బండిలో ఎక్కించుకొని వెళ్ళడానికి సిద్ధపడలేదు. అంటరా వాళ్ళు బండి ఎక్కితే, తమ స్థాయి దిగజారుతుందని, తామ

మైల పడిపోతామని అనుకున్నారు. మేము అందరూ ఇచ్చే డబ్బుకంటే రెట్టింపు ఇస్తామన్నా ఎవరూ ఒప్పుకోలేదు.

మా తరపున ఈ ఏర్పాటు చెయ్యదల్చుకున్న స్టేషన్ మాష్టారు కూడా ఏం చెయ్యాలో తోచక మౌనం వహించాడు. ఉన్నట్లుండి, ఆయన మనస్సులో ఏదో ఆలోచన వచ్చి 'మీలో ఎవరికైనా ఎడ్ల బండి నడపడం వచ్చా' అని అడిగాడు. మా సమస్యకి ఆయన పరిష్కార మార్గం వెతుకుతున్నట్లు అనిపించి, మేం వెంటనే - 'తోలగలం' అని గట్టిగా అరిచి చెప్పాం. ఆ మాట వినగానే ఆయన వాళ్ళతో మాట్లాడి వాళ్ళలో ఒకడు మమ్మల్ని ఎడ్ల బండిలో గోరేగావ్ తీసుకెళ్ళే ఏర్పాటు చేసారు. కానీ రెండు షరతులతో 1. మేము బండిని నడపడమే కాక రెట్టింపు పైసలు ఇవ్వాలి 2. బండి యజమాని మాత్రం బండి వెనకాల ప్రయాణం మొత్తం కాలినడకతో వస్తాడు. మైల పడకుండా ఎక్కువ డబ్బులు సంపాదించుకోవచ్చు కాబట్టి ఒకతను ఈ విధంగా మమ్మల్ని తీసుకెళ్ళడానికి ముందుకొచ్చాడు. ఈ తతంగం అంతా అయ్యి మేము గోరేగావ్‌కి బయలు దేరే సరికి సాయంత్రం 6:30 దాటింది. మా సామాను బండిలోకి ఎక్కించి స్టేషన్ మాష్టారికి ధన్యవాదాలు తెలిపి మేము బండి ఎక్కాం.

ఆ స్టేషన్‌కి కొద్ది దూరంలో ఒక నది ఉంది... అది చాలా వరకూ ఎండిపోయి ఉంది కానీ అక్కడక్కడా నీళ్ళున్న గుంటలు కనపడ్డాయి. బండి యజమాని ఆ నది దగ్గర ఆగి 'ఇక్కడ భోజనం చేస్తే మంచిది, లేకుంటే తర్వాత తాగడానికి నీళ్ళు దొరక్కపోవచ్చు' అనంటే మేము 'సరే' అని ఒప్పుకొన్నాం. అతను మా అన్నని తనకి ఇవ్వాల్సిన పైసల్లో కొన్ని ఇప్పుడే ఇస్తే, తను దగ్గరలో ఉన్న ఊళ్ళోకివెళ్ళి భోజనం చేసి వస్తానన్నాడు. మా అన్న పైసలు ఇవ్వడంతో ఆయన తొందరగా తిరిగి వస్తానని చెప్పి వెళ్ళి పోయాడు.

మాక్కూడా అప్పటికి చాలా ఆకలేస్తోంది కాబట్టి, తినడానికి వచ్చిన ఈ అవకాశానికి ఆనందించాం. టిఫిన్ డబ్బాలు తెరిచి తినడం మొదలు పెట్టాం. కొంచెం నీళ్ళు తాగితే గానీ గొంతు దిగేటట్లు లేకపోవడంతో, నది అంచులలో ఉన్న నీళ్ళ గుంటల దగ్గరికి వెళ్ళాం. అయితే అది తాగే నీరు కానే కాదు. బురదమట్టి, పైగా ఆ నీళ్ళు తాగే పశువుల మూత్రం, మలంతో కలిసిపోయి దాని దుర్గంధం భరించలేనిదిగా ఉంది. నిజానికి అవి మనుషులు తాగే నీళ్ళు కానే కావు. ఇక తప్పనిసరై మా టిఫిన్ డబ్బాలు మూసెయ్యాల్సి వచ్చింది. బండి యజమాని కోసం నిరీక్షించడం మొదలు పెట్టాం. చాలా సేపటి వరకు ఆయన రాలేదు. దిక్కులు చూడడం తప్ప మాకు ఇంకో గతి లేకుండా పోయింది. చిట్ట చివరికి ఆయన వచ్చాడు, మా ప్రయాణం మళ్లీ మొదలయ్యింది.

అర్థరాత్రి అయ్యే సరికి మా బండి రోడ్డు శిస్తు కట్టించుకొనే వసూలుదారు గుడిసె దగ్గరికి చేరింది. అది ఒక కొండ పక్కనే ఉండింది. ఆ కొండ పక్కకి వచ్చేసరికి మాకు అక్కడ చాలా ఎడ్ల బండ్లు రాత్రికి బస చెయ్యటానికి నిలిపి ఉండడం కనిపించింది. అప్పటికి మాకు ఆకలితో ప్రాణాలు పోతున్నాయి. ఎలాగోలా కొంచెం తినాలనిపించింది. కానీ ఈ మంచి నీళ్ళ సమస్య తీరడం ఎట్లా? బండి యజమానిని 'మాకు ఇక్కడ తాగే నీళ్ళు ఎవరైనా ఇస్తారా' అని అడిగాం. ఆయన ఇలా జవాబు ఇచ్చాడు: "ఆ శిస్తు కట్టించుకొనే ఆయన హిందువు. మీరు మహర్‌లని నిజం చెప్పారంటే, మీకు ఎట్టి పరిస్థితుల్లో నీళ్ళు ఇవ్వడు. ముస్లింలం అని చెప్పి మీ అదృష్టం పరీక్షించుకోండి". సరేనని మేము ఆ శిస్తు కలెక్టరు దగ్గరికెళ్ళి "సారూ మాకు తాగడానికి కొంచెం నీళ్ళు ఇవ్వరా" అని అడిగాం. "మీరు ఏ కులానికి చెందిన వాళ్ళు?" అని ప్రశ్నించాడాయన. నేను "మేము ముస్లింలం" అని జవాబిచ్చాను. నాకు బాగా పటుత్వం ఉన్న ఉర్దూ భాషలో మాట్లాడా కూడా. ఆలా చేస్తే మేము ముస్లింలు అని నమ్ముతాడనే ఆశతో. కానీ నా తెలివి పనికిరాలేదు. ఆయన చాలా కటువుగా "మీ కోసం నీళ్ళు ఎవరు దాచి ఉంచుతారు? ఆ కొండ పైన దొరకొచ్చు. కావాలంటే అక్కడికెళ్ళి తాగండి, నా దగ్గర మాత్రం నీళ్ళు లేవు" అని జవాబిచ్చాడు.

ఈ సంఘటనకి నా జీవితంలో చాలా ముఖ్యమైన స్థానం ఉన్నది. నాకు అప్పటికి 9 సంవత్సరాలే కానీ ఇది నా మనస్సులో చెరగని ముద్రలా మిగిలిపోయింది. ఈ ఘటన జరగక ముందు నేను అంటరాని వాడిననీ, అటువంటి వాళ్ళు కొన్ని వివక్షలకి గురి అవుతారనీ నాకు తెలుసు. ఉదాహరణకి, మా స్కూల్లో నన్ను నాకు పరీక్షల్లో వచ్చిన మంచి ర్యాంకు ప్రకారం అందరి మధ్యలో కూర్చోనివ్వాలి కానీ అలా కూర్చోనిచ్చే వారు కాదు. తరగతి గది వెనకాల నా సొంత గోనెగుడ్డ మీద కూర్చొనే వాడిని. ఆ గుడ్డని నేను రోజూ సాయంత్రం ఇంటికి తీసుకు వెళ్ళి మరుసటి రోజు పొద్దున్నే బడికి తెచ్చుకోవాలి. బడిలో చదువుకొనే అంటులేని కులాలకి చెందిన పిల్లలు మాత్రం దాహం వేసినప్పుడు మంచి నీళ్ళ పంపు దగ్గరికి వెళ్ళి, చేతులతో తిప్పుకుని నీళ్ళు తాగవచ్చు. టీచర్లు వాళ్ళకి అనుమతి ఇచ్చేవాళ్ళు. కానీ, నా సంగతి వేరుగా ఉండేది, నేను నీళ్ళ పంపుని అంటుకోకూడదు, ఎవరైనా దాన్ని తిప్పితే తప్ప నాకు దాహం వేసినా తీర్చుకొనే దారి లేదు. ఇవన్నీ తెలుసు నాకు.

కానీ ఈ సంఘటన మాత్రం నన్ను ఎన్నడూ ఎరగని దిగ్భ్రాంతికి గురిచేసింది, అంటరానితనం పట్ల ఆ రోజుల్లో అందరికీ ఉండే ఆలోచనను దాటి ముందుకెళ్ళి ఇంకా నిశితంగా పరిశీలించాల్సిన అవసరాన్ని నా ముందు పెట్టింది.

**తరగతిలో చర్చించాల్సిన అంశాలు:**

1. అంబేద్కర్ "మేము అందరూ ఇచ్చే డబ్బుకంటే రెట్టింపు ఇస్తామన్నా ఎవరూ ఒప్పుకోలేదు" అంటారు. ఎందుకు?

2. తరగతిలో ఎవర్నీ ముట్టుకోకుండా తనని వేరుగా కూర్చోమని అనేవాళ్ళని అంబేద్కర్ అంటారు. మీ స్కూల్లో గానీ, మరెక్కడైనా గానీ ఇలాంటి సంఘటనలు జరిగాయని మీరు విన్నారా? ఇప్పుడు కూడా ఇలాంటివి జరుగుతాయని మీరు అనుకుంటారా? భారత దేశంలో ఇప్పటికీ అస్పృశ్యతను పాటిస్తారా?

మా వెబ్‌సైట్‌లో జూపాక సుభద్ర రాసిన 'బడిలోనే దోస్తు పూరిల గాదు' కథ స్కూలు పిల్లలు ఈ విషయంలో ఎలా వ్యవహరిస్తారో వర్ణిస్తుంది. మరచి పోకుండా చదవండి.

## 2.5 విభిన్న పురుషత్వాలు

ఈ రోజు పాఠం చిన్న పట్నంలోని పాఠశాలలో ఒక బాలుడు ఎదుర్కొనే పక్షపాత వైఖరిని గురించి సరదాగా, ఆలోచన రేకెత్తించేలా మొహమ్మద్ ఖదీర్‌బాబు రాసిన కథ.

### మా యిస్కూలు యానివసరీకి దుమ్ము లేపేసినా !

మూషిక వాహన మోదక హస్త
చామరకర్ణ విలంబిత సూత్ర
వామనరూప మహేశ్వర పుత్ర
విఘ్న వినాయక పాద నమస్తే......

యిదీ మా యిద్యానికేతన్ కాన్మెంట్‌లో రోజూ పాడే ప్రార్దన. యీ మాత్రపు సంబడం ప్రార్దనని పాడించేదానికి మా అయిదో కిలసులోని గోదాలక్ష్మి, పొట్టి బుడంకాయ ఆర్కాట్ కళావాణి ఎన్నెన్ని శకలు పడేవాళ్లో తెలుసునా?

గొంతు సన్నంగా పెట్టి, నోరు తెరిస్తే సవర్లకు సవర్ల బంగారం రాలిపడిపోద్దేమో అన్నంత వయ్యారంగా మూతి పెట్టి, ఒకో లైను చెప్పడం- వంత పాడుతున్న మా అందరితట్టు బెట్టుసరిగా చూడటం, దీర్గం తీసి యింకో లైను చెప్పడం- చూసినారా మేమెంత క్లవర్లమో అన్నట్టుగా ముసిముసిగా నవ్వడం- యిదే దరువు.

వాళ్ళిద్దరి మిడియాలం చూస్తా వుంటే నా కడుపు కాలిపోతా వుండేది. దేవుడు యిట్టాంటి గొంతుని నాక్కూడా యిచ్చినాడు కదా యీ ప్రార్దన నేను మాత్రం చేయించలేనా అని బాదపడని రోజులా.

కాని ఎవురితో చెప్పుకునేది?

ఇస్కూలు హెడ్ మిసెస్సు రమాదేవి టీచరుకీ, ఇంగిలీషు చెప్పే శశిప్రబ టీచరుకీ నేను యిస్కూలుకి సరిగ్గా రానని పీకల్దాకా కోపం. లెక్కలు చెప్పే మాల్యాద్రయివోరికైతే మన మీద ఏకంగా పగే. ఒంగోపెట్టి వీపు మీద పెంచటాలు, బాగాహారాలు చేయించడానికి తప్పితే యింకో పనికి మన దెగ్గిరకు రానుగాక రాడాయన. సోషలు చెప్పే రుక్మిణీ టీచరు దెగ్గిర రొంత చనువుందిగానీ నా చేత ప్రార్దన చేయించమని చేప్పే అదాట్టి ఆమెకి లా.

అందుకే కడుపులో బాదని కడుపులోనే దాచుకొని 'ఏనాటికైనా నేను కూడా మీలాగా ప్రార్దన చేయిస్తా..... చూస్తా వుండండి' అనుకుంటా ఉండేవాణ్ణి. ఆ రోజు కూడా అట్నే అనుకుంటా ప్రార్దనయ్యాక కిలాసులోకి వెళ్లి కూచుంటే అయిదు నిమిషాల్లో చెప్పులాడించుకుంటా వచ్చింది రమాదేవి టీచరు.

'యియ్యాల కిలాసులా. నాకు యానివసరీ దే పనుంది. మీరంతా పుస్తకాలు తీసి చదవతా కూచోండి. శబ్దమొచ్చిందో చెమ్డాలు తీస్తా' అని బెత్తం ఆడించింది.

ఆనేక అందరితట్టూ చూస్తా 'మీలో యాక్షను చేసే యింటరెస్టు ఉన్నోళ్ళంతా లేచి నిలబడండి' అనింది.

ఆ మాటామె అన్నదే తడవు కాండూరి మురళీగాడూ, కందుల మాలకొండరావుగాడూ, గోదాలక్ష్మి, పార్వతీ, ఎన్.మానస (యీళ్లంతా మా కిలాస్‌లో క్లవర్లు. ఏ పనైనాసరే యీళ్ళు చేసి పార్యాకగలరని మా రమాదేవి టీచరికి నమ్మకం) టకటకా లేచి నిలబడిపొయ్యారు.

నా గుండె కాయ గుబగుబలాడింది.

మన సత్తవ చూపించాలంటే యిదే చాన్సనుకొని మెల్లగా నేను కూడా లేచి నిలబడినాను.

నన్ను చూడటంతోటే రమాదేవి టీచరు నవ్వు మొకం పెట్టింది.

"నీకు తెలుగేమి వచ్చురా 'నీకీ నాకీ', 'మాకీ మీకీ' ముందా? ఇస్కూలికి సరిగా రారా నాయినా అంటే రాడుగానీ అయ్యకి డ్రామలు కావాల్సొచ్చినాయే" అనింది నవ్వతా. (అగస్టు పదిహేనుకి రుంగుకాయితాలు కడతా 'పురికోస విరగ్గొట్టేదా టీచర్' అని అడిగినప్పటి నుంచి ఆమెకి నా తెలుగు బాషంటే నవ్వు).

నేను మొకం చిన్నగా పెట్టుకొని కూచునేసినాను. కిలాసంతా గొల్లుమని పొళ్ల బయటపెడతా నవ్వింది.

గోర అవమానం! పోయిన సమచ్చరం నాలుగో కిలాస్‌లో కూడా యిదే అవమానం!

యానివసరీ దేకి క్లవర్ల చేత నాటాకాలేయించడం, రిహార్సల్సుకని వాళ్లకు మాత్రం పొద్దున రెండు, సాయింత్రం రెండు హాయిగా కిలాసులు ఎగనూకించడం, మాబోటి మొద్దు నాయాళ్లందరినీ కూచోబెట్టి సాది సాది చదివిస్తా వుండటం- కొత్తయితే కదా.

మొద్దుల్లో మిగిలినోళ్ల సంగతన్నా కాస్త నయంగానీ నా బతుకు మరీ హీనం.

మా కిలాస్‌లో క్లవర్లు ఎట్టా నాతో మాట్టాడకపోయినా మొద్దు నాయాళ్లలో కూడా సగం మంది మాట్లాడేవారు కాదు. పైగా నేనంటే వాళ్లకి కిండలు.

మడతలు పడిపోయి- నల్లంగా మాసిపోయిన యూనిఫారమ్ వేసుకొస్తాననీ (మూడు నెల్లు పంతం పట్టినా రెండు జతల యూనిఫారమ్ కుట్టించలాకపోయిన మా నాయిన్ను ఏం చేసినా పాపంలా), చెడ్డీలు వెనకతట్లు చిరిగిపోతే లోపల్నించి పిన్నీసులు పెట్టుకుంటాననీ (కుట్టడానికి దారం దొరక్కపోతే టెంపరరీగా మా నాయినమ్మ చేసేదట్ట) వాళ్లందరికీ బలే చిన్న చూపు.

హోమ్ వర్కు చేయక, క్యారేజీ రెడీకాక (రెడీగాకా పొడా? వండక) ఇస్కూలు ఎగనూకినందుకు 'బడికిరాని మొద్దు- చదువురాని ఎద్దు' అని ఏడిపిస్తా వుండేవాళ్లు నన్ను.




వాళ్లెంతగా ఏడిపించినా నేను అయితేమందిలే అనుకుంటా వుండేవాణ్ణిగానీ ఆ రోజు రమాదేవి టీచరు చేసిన అవమానానికి మాత్రం మండిపొయ్యింది.

తెలుగు రాకపోతే నాదా తప్పు? దానిని మా యింట్లో మాట్లాడము. మా కసాబ్‌గల్లీలో కూడా మాట్లాడము. పోనీలే పాపం అని ఇస్కూల్లో అందరిలాగా ఇంగిలీషూ తెలుగు చదవడం రాయడం నేర్చుకుంటానే ఎగ్రస్ట్రాగా తెలుగు మాట్లాడటం కూడా నేర్చుకుంటా వుంటే మా రమాదేవి టీచరు రొంతన్నా కనికరం లాకుండా అట్టా మాట్లాడేసిందే అని ఒళ్ళు మరిగిపోయింది.

ఆ రోజు రాత్రి మా నాయినమ్మ పక్కలో పొణుకొని అంతా చెప్పుకొని ఏడ్చినాను. మా నాయినమ్మకు మండిపొయ్యి ' ఆ అమ్మతల్లికి మన బాష వచ్చుంటనా నీకు తెలుగు రావడానికా? వూరుకోరా అయ్యా' అని రమాదేవి టీచరుని తిడతా నన్ను గట్టిగా పొదుగుకునింది.

ఆ రాత్రంతా నాకు నిద్రే పట్టలా. ఏందేందో ఆలోచనలు. రమాదేవి టీచరు మీద ఎట్టా పగసాదిద్దామా అని చాలాసేపు ఆలోచించినాను. అట్టా ఆలోచిస్తా వుంటే తటక్కన గబ్బర్‌సింగు గుర్తుకొచ్చినాడు.

ఆ నాయాలెవరో నాకు తెలియదు. వాడు మాట్లాడేదేది కూడా నాకు అర్థం కాదు. అయినాగానీ వాడి మాటలన్నీ నాకు కంఠోపాటమే. డెకరేషను పని లేనప్పుడల్లా మా నాయిన రికార్డు ప్లేయరు యింటికితెచ్చి, తిప్పిచ్చి, మళ్లిచ్చి గబ్బర్‌సింగు[1] మాటలే వింటా వుండేవాడు.

యానివసరీ డేకి ఆ డైలాగులు చెబితే?

బొంబాట్‌గా వుందనిపించింది ఐడియా!

మరుసటి రోజు ఫస్టు పిరీడులో క్లవర్లందరూ రిహాల్సల్సుకి వెళ్లినాక సైగ్గా లేచి నేను కూడా అవి జరిగే తాటాకు కొట్టంకాడికి వెళ్లినాను.

నన్ను చూడంగానే రమాదేవి బెత్తమెత్తుకొని తరుముకొచ్చె. సరికి మీసాల సుబ్బరాజయివోరు నన్ను చూసేసినాడు. అయినా మా క్లవర్ల రిహాల్సల్సు చూడటానికని వచ్చినాడంట.

'ఏమిరా కరీం కొడకా! కిలాసు లా?' అన్నాడు నన్ను చూసి.

'వుందిగానీ నేను యాక్షన్ చేస్తాను సార్' అన్నాను రొంత బయ్యంగా.

'ఏమి యాక్షనురా?' అన్నాడాయన మీసాల నిండుగా నవ్వి.

'గబ్బర్‌సింగు సార్. చేసేదా?' అని, ఆయనెక్కడ వొద్దంటాడో ఎమ్మట్నే బీకరంగా గొంతు పెట్టి 'కితినే ఆద్మి థే' అంటా మొదలు పెట్టినాను.

ఆణ్ణుంచి డైలాగులు కొడతా కొడతా, 'గోలీ ఖా' దాటుకొని 'హహ్హహెహెహ్హా' అని గబ్బర్‌సింగులాగా కళ్లమ్మట నీళ్లు తిరిగేసేపు నవ్వి, 'కబ్ హై హెూలీ......... హెూలీ కబ్ హై' దాకా నే పోకుండా అప్పజెప్పేసరికి మా రమాదేవి టీచరుతో సహా అందరూ గుడ్లప్పగించి చూస్తా వుండిపొయ్యారు.

సుబ్బరాజయివోరికైతే సంతోషంతో ఒళ్లు నిండిపోయ్యింది.

'శబ్బాష్‌రా కరీం కొడకా. యానివసరీకి యిదెయ్' అన్నాడు. యింక మాట లేదన్నట్టుగా. రమాదేవి టీచరు నా తట్టూ సుబ్బరాజయివోరి తట్టూ మర్చిమార్చి చూసి ఏమీ అనలాక గమ్మునైపోయింది.

యింకా సమచ్చరం మా యానివసరీడేకి క్లవరు నాయాళ్లు వేసిన నాటకాలు, చేసిన డాన్సాటలు, పాడిన 'హొదినకు ఒక పాటలు ఎటు కొట్టుకొని పోయినాయోగానీ నేనూ నా గబ్బర్ సింగు మాత్రం స్టేజు స్టేజంతా కుమ్ములో దుమ్ము చేసేసినాం.

ఆ దెబ్బతో మా ఆరో కిలాసు నుంచి గోదాలక్ష్మి రాకపోయినా కళావాణి లేటుగొచ్చినా ప్రార్థన చేయించే చాన్సు మనదే. వేరే చెప్పాల్నా?

1. 1975లో వచ్చిన సూపర్ హిట్ హిందీ సినిమా 'షోలే' లో విలన్ గబ్బర్‌సింగ్. అమ్జాద్‌ఖాన్ పోషించిన భయంకర బందిపోటు పాత్ర చెప్పిన డైలాగులు అతడి నవ్వు, మానరిజమ్స్ దేశంలో అందరికీ తెలిసేంత ప్రాచుర్యం పొందాయి.

**తరగతిలో చర్చించాల్సిన అంశాలు:**

1. టీచర్లకి ఇష్టమైన విద్యార్థులు లేదా స్కూల్లో అందరూ అన్ని సందర్భాల్లో, అన్ని విషయాల్లో 'క్లవర్' అని భావించే విద్యార్థుల పట్ల మీకు కోపం వచ్చిన సందర్భాలు ఉన్నాయా? లేదా మీరే 'క్లవర్'గా ఉన్న సందర్భాలున్నాయా?

2. మన విద్యా వ్యవస్థలో పోటీతత్వం మరియు ప్రతిభ గురించి ఈ కథ ఏ విధంగా చర్చిస్తుంది?

3. ప్రతిభకి, సామాజిక నేపథ్యానికి సంబంధం ఉందా? అంటే సాధారణంగా ఏ వర్గానికి, కులానికి చెందిన పిల్లల్ని ప్రతిభావంతులుగా గుర్తిస్తారు?

4. ఏ భాషనైనా, తెలుగు గాని ఇంగ్లీషు గాని, బాగా మాట్లాడాలంటే కుటుంబ నేపథ్యం మరియు చదువు చాలా తోడ్పడతాయి. మనం ఎవరైనా భాషని ధారాళంగా మాట్లాడితే వాళ్ళు చాలా తెలివైన వాళ్ళని అనుకుంటాం. ఇది నిజమేనా? భాష రాని వాళ్ళందరూ మొద్దులేనా? ఆలోచించండి.

తెలుగు సినిమా హీరో గురించి సింగరాజు రమాదేవి విశ్లేషణ చదవండి.

## తెలుగు సినిమా హీరో : పురుషత్వానికి ఒక ప్రమాదకర నమూనా.

"ఇంతకీ వీడు మంచి వాడా, చెడ్డవాడా అని ఆలోచిస్తున్నావు కదా? ఖచ్చితంగా మంచి వాడిని మాత్రం కాను". అంటాడు ఈ మధ్యనే హిట్టయిన ఒక తెలుగు సినిమాలోని హీరో.

ఇటీవలి కాలంలో హిట్టయిన అనేక తెలుగు సినిమాలు ప్రేమ, పగ, ప్రతీకారం, హింస అనే అంశాల చుట్టూ తిరుగుతున్నాయి. నిజం చెప్పాలంటే కథ అనేది సినిమాల నుంచి మాయమై, కథానాయకుడే ఇంతింతై, వటుడింతై అన్నట్లు సర్వాన్ని ఆక్రమించుకుని మిగిలిన పాత్రల్ని కూడా మింగేస్తున్నాడు. సినిమాలోని ఇతర పాత్రలు అతని గొప్పతనాన్ని పొగిడే వాటిగానో, తమ చేష్టలతో కొంత హాస్యం తెప్పించటానికో ఉంటున్నాయి. ప్రతి నాయకుడు హీరో గుండెల్లో పగని రగిలించడానికి, హీరోయిన్లు అతని మగతనాన్ని, లైంగికతను చాటే ప్రియురాలు లేదా భార్యగానో ఉంటారు.

- కొన్నేళ్ళ క్రితం వరకూ తెలుగు సినిమా హీరోలపై 'రాముడు మంచి బాలుడు లాగా అన్ని మంచి గుణాలే కలిగి ఉండేవాడు. నిజానికి ఏ మనిషిలోనూ పూర్తి సుగుణాలు ఉండవు' అన్న విమర్శ ఉండేది. నేటి మన హీరోలు ఈ అపప్రధను పూర్తిగా తుడిచి పెట్టేశారు. అయితే వాళ్ళు వాస్తవ జీవితానికి దగ్గరగా జరిగారనుకుంటే పొరపాటే. దీనికి పూర్తి భిన్నంగా వాళ్ళిప్పుడు పోకిరి, జులాయి, ఇడియట్ లయ్యారు.

- బహిరంగ ప్రదేశాల్లో తాగి తందనాలాడి అందర్ని తిట్టి, కొట్టి ఇబ్బంది పెడతాడు*(వెంకీ)*.

- చిన్నప్పటి నుంచి ఏ కలక్టరో, లాయరో కావాలనుకోకుండా, మాఫియా డాన్ కావాలని కలలు కని ఆ దిశగా కృషి చేస్తూ ఉంటాడు *(డాన్ శీను, బిజినెస్ మెన్)*.

- చట్టంపై ఏ మాత్రం గౌరవం లేకుండా (తను స్వయంగా పోలీస్ ఐనా సరే) తరచుగా చట్టాన్ని తన చేతుల్లో తీసుకుని తన ఇష్టం వచ్చినట్టు అందరిని తన్నడం, చంపడం చేస్తూ ఉంటాడు *(టెంపర్, గబ్బర్ సింగ్)*.

- ప్రేమించిన అమ్మాయి రౌడీకి చెల్లెలైతే, ఆమె ప్రేమ పొందడానికి ఆ రౌడీ గ్యాంగ్ లో చేరిపోయి ఆ రౌడీ చేసే వెధవ పనులన్నింటిలో సహాయపడుతూ, మొత్తానికి తన ప్రేమలో సఫలమవుతాడు *(ఢీ, లౌక్యం)*.

- ఇక పొగ తాగడం, మద్యం సేవించడం వంటి హానికరమైన అలవాట్లు, మన హీరోలకి సర్వ సాధారణంగా ఉంటాయి *(గుండె జారి గల్లంతయ్యిందే, డాన్ శీను, రేసు గుర్రం, అలా చాలా సినిమాలలో...)*

పైన పేర్కొన్న అన్నిటితోపాటు, అన్ని చిత్రాలలో కామన్‌గా ఉండే అంశం హీరో యొక్క కండ బలం! అతను గన్ను నుండి గొడ్డలి దాకా అన్ని ఆయుధాలు వాడుతూ, గుర్రం నుండి విమానం దాకా అన్ని వాహనాలు నడుపుతూ, ఇరవై మంది మూకుమ్మడిగా మీద పడినా మట్టి కరిపించగల సమర్థత కలిగి ఉంటాడు!

# Housework

## THE INVISIBLE LABOUR

### 3.1 "MY MOTHER DOES NOT WORK"

We are used to seeing women work around the house from early in the morning to late at night. They fetch and store water, clean the house and the surroundings, cook, wash everyone's clothes, take care of the children and the elderly, and attend to those who may be sick. All this back-breaking work is pulled together in what is called "housework."

Women seem "naturally" suited to housework. Others may "help" them, but housework is actually their responsibility. In our society, womanhood is defined through these activities. It is common to speak of women who are not good at these activities as un-womanly.

In fact we are shocked if all this is described as "work" because it is generally considered as an expression of women's love for the family. They are not expected to want appreciation, remuneration or even anything else in return. The more selfless and service-oriented a woman is, the better she is considered. So, even when women work outside the home and earn money for the family, they are expected to cook, take care of everyone, and also work around the house.

Read the poem in the box. Can you explain the lines: "The guilt that the speaker does not feel haunts the reply."

We all know that there are no such similar expectations of men. Girls in a family are required to help with housework, but not the boys. Men are expected to earn for the family, not to share the work around the house or to look after the people in the house. Of course some men and some boys help in the house and do cook. The numbers may be growing, but even today, that is not generally true. The message that men get from society is that they should not do housework. Men who help in the house may even be laughed at.

> The teacher's question – "What does your mother do?"
>
> The automatic answer– "Nothing, she's a housewife."
>
> The guilt that the speaker does not feel haunts the reply.
>
> The knowledge
>
> That the one who wiped and polished the shoes on his feet -
>
> Who washed and ironed the clothes on his body -
>
> Who made the dosa he ate for breakfast -
>
> Who packed the tiffin box in his bag -
>
> The one who does these things every day
>
> Does nothing . . . she is only a mother.
>
> Source: Facebook

**Points to discuss:**

1. Do you think this method of dividing work is fair and just?

2. How does it make women's work around the house "invisible"?

3. Does it give women any choice? What do you think and why?

4. Do you think there will be more of a sense of sharing and joy in the house if everyone in the family works together at the household chores?

The funny thing is that men do all these activities for money. And when they work for pay, they specialize in doing only one thing. We all know Sanjeev Kapoor, the famous chef, don't we? In hotels, housekeeping is a postgraduate specialization. Male nurses, ward boys and doctors care for the elderly and sick. Washer people can be both men and women. Laundries are usually run by men. Men are tailors.

Let us think about these questions with the help of the following poem by Vimala, "Vantillu." Here, a woman tells the story of women's lives. It's the story of the poet's mother, and all "mothers' mothers." It is her story as well. History brings no change to women's lives. What was fun when children played together, turns into drudgery for the grown woman who slaves alone. We never learn the mother's name—or even the speaker's name. The mother is a ghost who haunts the poet's kitchen, her arms turned into spoons and spatulas. The poet remembers her as flaring up like a furnace sometimes. But her anger did not start any revolution. In fact, despite the lifetime that women have given to kitchens, the names engraved, even on the vessels, are those of their husbands.

Modernity (which, political theory tells us, promises freedom to all) brings the poet a fancy kitchen with modern gadgets. But she remains, like her mother, a slave to its demands. Even though some of the details of the poem may sound specific to some families and communities (the dalit poet Challapalli Swaroopa Rani, for instance, contrasts this kitchen with the three stones that her people cook on), it highlights the nature of compulsion and drudgery in everyday cooking.

## Vantillu (The Kitchen)

I remember the kitchen's
flavour upon flavour,
a mouthwatering treasury,
pungence of seasonings,
and the aroma of incense
from the prayer room
next door. Each morning
the kitchen awoke
to the swish of churning butter,
the scraping of scoured pots.
And in the centre, the stove,
fresh washed with mud, painted
and bedecked, all set to burn.

We saved secret money in the
seasoning box; hid sweets too,
and played at cooking with lentils and
jaggery.
We played Mother and Father,
in the magic world of kitchen
that wrapped childhood in its spell.

No longer playground for the grownup
girl
now trained into kitchenhood.

Like all the mothers
and mothers' mothers before her, in the kitchen,
she becomes woman right here.
Our kitchen is a mortuary.
Pans, tins, gunny bags
crowd it like cadavers
that hang amid clouds of damp wood smoke.
Mother floats, a ghost here,
a floating kitchen herself,
her eyes melted in tears,
her hands worn to spoons,
her arms, spatulas that turn
into long frying pans, and
other kitchen tools.
Sometimes mother glows
like a blazing furnace
and burns through the kitchen,
pacing, restless, a caged tiger,
banging pots and pans.
How easy, they say,
the flick of the ladle and the cooking's done.
No one visits now.
No one comes to the kitchen
except to eat.

My mother was queen of the kitchen,
but the name engraved on the pots and pans
Is Father's.

Luck, they say, landed me in my great kitchen:
gas stove, grinder, sink, and tiles.
I make cakes and puddings,
not old-fashioned snacks as my mother did.
But the name engraved on pots and pans
is my husband's.

My kitchen wakes
to the whistle of the pressure cooker,
the whirl of the electric grinder.
I am a well-appointed kitchen myself,
turning round like a mechanical doll.
My kitchen is a workshop, a clattering,
busy, butcher stall, where I cook
and serve, clean, and cook again.
In dreams, my kitchen haunts m
my artistic kitchen dreams,
the smell of seasonings even in jas

Damn all kitchens. May they bur
cinders,
the kitchens that steal our dre
drain
our lives, eat our days--like s
enormous vulture.
Let us destroy those kitchens
that turned us into serving spoons
Let us remove the names engraved
pots and pans.
Come, let us tear out these prin
stoves,
before our daughters must step
solitary into these kitchens.
For our children's sakes,
let us destroy these lonely kitchen

Translated by B V L Narayana Row

***Points to discuss:***

1. How do you understand the line "she becomes woman right here"? Can you relate it to what was discussed in Unit 2 on Socialization?

2. Does the poem describe what happens in your own house also? If not, can you describe for the class what happens in your house?

3. The poet's mother sometimes flares up into a furnace. Does this happen with your mother? Why do you think this happens?

4. Is the kitchen shown in the poem always a place of drudgery? When is it not so?

**Did you know?**

In every country across the world, men spend less time on household work than women. If we compare different countries, in some (such as Norway and Finland) they spend more time compared to others (for example, Mexico, Turkey, India). But in India they spend the least amount of time on housework.

According to a survey done by the United Nations, Indian women spend five and a half hours each day on housework whereas men spend half an hour to forty five minutes!

**Do you know the cost of the economy of care?**

If the 35 crore Indian women were paid for all the work that they do in and around the household in India, it would amount to 29 trillion Indian rupees.

This is 61% of India's Gross Domestic Product!

## 3.2 "SHARE THE LOAD"

*In this class, we will read an excerpt from a short essay by Judy Brady, an American writer, that humourously describes what it means to be a wife—to be in the service of the husband and children without expecting much in return. It shows that the roles of wife and husband are not equal and complementary. They are unequal because just by being a husband, a man has many privileges and personal services. The essay questions this male privilege in marriage and also the inequality in a husband-wife relationship. It forces us to think about new relationships that can be more equal and therefore better.*

**I want a wife!**

I belong to that class of people known as wives. I am A Wife. And, not altogether incidentally, I am a mother.

Not too long ago a male friend of mine appeared on the scene fresh from a recent divorce. He had one child, who is, of course, with his ex-wife. He is looking for another wife. As I thought about him while I was ironing one evening, it suddenly occurred to me that I too would like to have a wife. Why do I want a wife?

I would like to join new courses (in college) which will improve my chances of promotion so that I can become economically independent, support myself, and, if need be, support those dependent upon me. I want a wife who will work, earn, and send me to these classes.

And while I am attending the classes, I want a wife to take care of my children. I want a wife to make sure my children eat properly and are kept clean. I want a wife who will wash the children's clothes and keep them mended. I want a wife who is a good and nurturing attendant to my children, who arranges for their schooling, makes sure that they have an adequate social life with their peers, takes them to the park, the zoo, etc. I want a wife who takes care of the children when they are sick, a wife who arranges to be around when the children need special care, because, of course, I cannot miss classes. My wife must arrange to lose time at work and not lose the job. It would be good if my in-laws could join us and take care of the children while my wife is working.

I want a wife who will take care of my physical needs. I want a wife who will keep my house clean, a wife who will tidy up after my children, a wife who will tidy up after me. I want a wife who will keep my clothes clean, ironed, mended, replaced when need be, and who will see to it that my personal things are kept in their proper place so that I can find what I need the minute I need it.

I want a wife who will take care of my parents well. When they stay with us, I want a wife who will take care of their everyday needs and food preferences. I want a wife who will serve them coffee the way they want it. I want a wife who will keep the house clean, will prepare special meals, serve them to me and my family. I want a wife who takes care of all the needs of my parents so that they feel comfortable and who makes sure that they have everything. I want a wife who welcomes my friends, cooks for them and serves them. And I want a wife who knows that sometimes I need a night out by myself.

I want a wife who is sensitive to my sexual needs, a wife who makes love passionately and eagerly when I feel like it, a wife who makes sure that I

am satisfied. And, of course, I want a wife who will not demand sexual attention when I am not in the mood for it. I want a wife who assumes complete responsibility for birth control, because I do not want more children.

If, by chance, I find another person more suitable as a wife than the wife I already have, I want the liberty to replace my present wife with another one. Naturally, I will expect a fresh, new life; my wife will take the children and be solely responsible for them so that I am left free.

When I am through with my new course and have a job, I want my wife to quit working and remain at home so that my wife can more fully and completely take care of a wife's duties. My God, who wouldn't want a wife?

***Points to discuss:***

1. Why does Judy Brady exclaim "My God! Who wouldn't want a wife?"

2. Can you list three important aspects of being a good wife from the extract above?

3. Can you list three important aspects of being a good husband from the above extract?

4. Are your two lists above different, or the same? If they are not, why do you think they are or they are not?

## Share the load

As you have seen in the earlier lesson as well as in the section above, there is an enormous amount of work that a wife and a mother do which most people generally do not consider as "work." Read, for instance, the lists of household work in the boxes that follow. Not all kinds of work may be relevant in our different contexts, but we do get a sense of the sheer volume of work that needs to get done to keep a house running smoothly. You may also have seen some recent advertisements that try to raise this issue in a thoughtful manner. Take a look, for example, at the series of advertisements for household products that Havells brought out on housework in 2014, titled "Respect for Women," on our website, or on <www.youtube.com> on your own. Similarly, see an advertisement for a washing powder titled "Is laundry only a woman's job? Share the Load." More importantly, we can see that housework, by nature, is not necessarily suited to women alone. Actually, we can see clearly that housework can be easily and equally well-handled by men, whether married or not. In fact, the Havells series of advertisements are telling us that marriage is not simply about living together but about friendship, companionship, and jointly sharing everything, including housework—we need to move ahead of earlier models of marriage where only women served their husbands and families.

**Daily household chores – morning**

- Clean the yard/front portion and put kolam/muggu
- Pick up the milk packets and newspaper
- Clean the kitchen counters and mop
- Clear remains from last evening's dishes and put them for wash
- Cut vegetables, boil milk, prepare tea/coffee
- Cook breakfast and coffee and serve
- Cook lunch and pack boxes for children and adults
- Cook an extra meal for the children after they return from school
- Make up the beds - yours and children's
- Clean the dining table, reading tables and beds of litter, pencils, papers, books and gadgets
- Sort the clothes to be washed and soak them/put them in the machine
- Put the trash out to be picked up
- Water the plants
- Clean/wash bathrooms - yours and children's

**Daily household chores – evening**

- Help children complete homework
- Drop them at the hobby class and pick them up
- Prepare dinner and serve
- Gather dried clothes, fold them, sort them for ironing
- Plan the next day's meals and make necessary preparations (soak, cut and preserve, set curd)
- Take out the washed dishes and put them away
- Clean kitchen (counter)

**Housework Routine–Weekly chores**

**Bedrooms**

- Strip beds & wash all bedding
- Clean all surfaces & dust ornaments & pictures
- Clean mirrors
- Dust light shades
- Vacuum clean mattress
- Vacuum clean window vents
- Vacuum clean skirting boards
- Vacuum clean floors
- Make beds with fresh clean bedding

**Bathrooms**

- Put towels and bathmats into the wash
- Clean toilet
- Clean sink, bath and shower
- Clean mirrors
- Wipe down tiles
- Vacuum clean window vents
- Vacuum clean skirting boards
- Vacuum clean floors
- Mop floor
- Put out fresh towels & bathmat

**Stairs & Landings**

- Dust pictures & ornaments
- Dust /wipe spindles & banisters
- Dust light shades
- Vacuum clean skirting boards
- Vacuum clean floors
- Vacuum clean stairs

**Living Rooms – Lounge / Dining / Conservatory**

- Wash all cushion covers / throws
- Dust all surfaces, pictures & ornaments
- Dust lamps & light shades
- Clean coffee & side-tables
- Recycle unwanted magazines & newspapers
- Vacuum clean sofa
- Vacuum clean window vents
- Vacuum clean underneath sofa
- Vacuum clean floor & rugs

**Hallway**
Dust pictures & ornaments
Dust light shades
Vacuum skirting boards
Vacuum floors
Mop floors

**Kitchen**
Wipe down work surfaces & cupboard/ drawer fronts
Clean kitchen windowsill
Clean hob & wipe down the oven
Empty toaster tray & clean toaster
Clean microwave inside & out
Clean bread bin inside & out
Wipe down & clean small appliances on kitchen work tops
Scrub kitchen sink
Wipe down large appliances
Clean kitchen table & chairs
Wipe down kitchen bin
Vacuum clean light shades
Vacuum clean window vents
Vacuum clean skirting boards
Vacuum clean floor
Mop floor

**Toilet**
Put towels into the wash
Clean toilet
Clean sink
Dust light shades
Wipe down tiles
Vacuum clean window vents
Vacuum clean skirting boards
Vacuum clean floors
Mop floors
Put out fresh towels

**Other**
Check food stocks
Check household stocks
Plan menu
Write shopping lists

***ASSIGNMENT***

You have seen in the boxes above detailed lists of daily household and weekly tasks. These lists demonstrate the kind of pressure that housewives experience to maintain the house. Prepare similar lists of household tasks, both daily and weekly, followed in your family or that of someone you know.

Read the incident narrated in the following box. Do you think things are different for women from different socio-economic, caste, class and community backgrounds? Why?

Go to our website and read Abburi Chaya Devi's "Srimathi – Udyogini" there. Discuss with your classmates how this story compares with the stories shown in the advertisements mentioned above.

**You may become the first Indian woman CEO of Pepsico. Even then your priority should be to buy milk for the household!**

This is about 14 years ago...And I got a call about 9.30 in the night from the existing chairman and CEO at that time. He said, Indra, we're going to announce you as president and put you on the board of directors...I got home at about 10, got into the garage, and my mother was waiting at the top of the stairs. And I said, "Mom, I've got great news for you." She said, "Let the news wait. Can you go out and get some milk?" So like a dutiful daughter, I went out and got the milk and came back...I banged it on the counter and I said, "I had great news for you. I've just been told that I'm going to be President on the Board of Directors. And all that you want me to do is to go out and get the milk, what kind of a mom are you?" And she said to me, "Let me explain something to you. You might be president of PepsiCo. You might be on the board of directors. But when you enter this house, you're a wife, you're a daughter, you're a daughter-in-law, you're a mother."

(Indra Nooyi, Chairman of Pepsico, 1st July 2014.)